
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





లోపలి పేజీలో

భూదేవి పేటలో ఘనంగా అమ్మవారి దశమ వార్షికోత్సవం


విజయవాడ | సంపుటి:13 | సంచిక:278 | మంగళవారం | మార్చి 18, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## 10 సూత్రాలు నిర్దేశించుకున్నాం

## స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నాం

విజన్-2047పై అసెంబ్లీలో ప్రసంగించిన సీఎం చంద్రబాబు

2



## ఉపాధి హామీ పథకం పేరుతో 250 కోట్ల స్కాం

-అసెంబ్లీలో ఉపాధిహామీ పథకంపై చర్చ

- రూ. 250 కోట్ల అవినీతి గుర్తించామన్న డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

వైఎస్సార్సీపీ హయాంలో ఉపాధి హామీ పనుల్లో అవినీతిని గుర్తించామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు తమ దృష్టికి తెచ్చారని పవన్ వెల్లడించారు. దానిపై విచారణ సాగుతోందన్నారు.



## 'ఉగ్రవాదాన్ని సహించే ప్రసక్తే లేదు'

## న్యూజిలాండ్ ప్రధానితో మోదీ చర్చలు

న్యూఢిల్లీ: పరస్పర ప్రయోజనకరమైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు చర్చలు ప్రారంభించాలని భారత్, న్యూజిలాండ్ నిర్ణయించాయి. రక్షణ, భద్రతాపరమైన సంబంధాలు బలోపేతం సహా సంస్థాగతపర్చాలని నిశ్చయించాయి. రక్షణ రంగంలో సహకారం కోసం రోడ్‌మ్యాప్ సిద్ధం చేయాలని అంగీకారానికి వచ్చాయి. భారత పర్యటనలో ఉన్న న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్‌తో ప్రధాని మోదీ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు జరిపారు. వాణిజ్యం, వ్యవసాయం, విద్య, రక్షణ రంగాల్లో సంబంధాలను విస్తృతపర్చుకోవాలని ఇరువురు నాయకులు నిర్ణయించారు."ఉగ్రవాదంపై మా ఇద్దరిది (న్యూజిలాండ్ ప్రధాని) ఒకే అభిప్రాయం. 2019 మార్చి15న క్రైస్ట్ చర్చిపై ఉగ్రదాడి జరిగినా లేదా 2008 ముంబయి దాడులు అయినా ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్న ఆమోదయోగ్యం కాదు. ఉగ్రవాదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉగ్రవాదం, వేర్పాటువాదంపై భారత్, న్యూజిలాండ్ కలిసి పనిచేస్తాయి. న్యూజిలాండ్‌లో భారత వ్యతిరేక కార్యకలాపాలపై మా ఆందోళనను తెలియజేశాం. చట్టవిరుద్ధ కార్యకలాపాలకు వ్యతిరేకంగా భారత్‌కు న్యూజిలాండ్ ప్రభుత్వం సాయం చేస్తుందని విశ్వసిస్తున్నా."అని ప్రధానమంత్రి మోదీ తెలిపారు.ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛాయుత వాణిజ్యానికి భారత్, న్యూజిలాండ్ మద్దతిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. ఇరు దేశాలు అభివృద్ధి విధానాలు విశ్వసిస్తాయని, విస్తరణవాదాన్ని కాదని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఎదురవుతున్న సమస్యలు గురించి ప్రధాని మోదీతో చర్చించానని న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లుక్సాన్ తెలిపారు.

## చేనేత కార్మికులకు ఫ్రీ కరెంట్ ..కేబినెట్ గ్రీన్‌సిగ్నల్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ మీటింగ్ లో చేనేత కార్మికుల ఇళ్లకు 200 యూనిట్ల వరకు, మరమగ్గాలకు 500 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించింది. టీచర్ల బదిలీల నియంత్రణ చట్టసవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది. అంతేకాకుండా అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.రాజధాని అమరావతి భూకేటాయింపులపై క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సీఆర్డీఏ ఆమోదించిన రూ.37,072 కోట్ల పనులకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఎస్సీ వర్గీకరణ అంశంపైనా కేబినెట్ భేటీలో చర్చ జరిగింది. ఈ అంశంపై ఇటీవల రాజీవ్‌రంజన్ మిశ్రా కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. ఆ నివేదికకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మిగతా 2లో





## వీఆర్ పోలీసుల శాలరీలను పరిశీలిస్తున్నాం -హోం మంత్రి అనిత

2

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు -యోగి ఆదిత్యనాథ్

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడలేకపోయారని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ విమర్శించారు. హోలీ సందర్భంగా బెంగాల్‌లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. బీర్భమ్ లో రెండు వర్గాలకు చెందిన ప్రజల మధ్య ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణపై యోగి స్పందించారు.ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని మరణోత్సవమని చేసి మాట్లాడారని విమర్శించారు.



మిగతా 2లో

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా15 రహదారుల నిర్మాణం

-ట్రాఫిక్ పెరగకుండా చర్యలు చేపట్టామంటున్న వీఎంఆర్‌డీఏ

- ఉత్తరాంధ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి

2



## వైసీపీ పై బుదరచల్లేందుకు ప్రభుత్వ యత్నం

### బొత్స సత్యనారాయణ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైయస్‌ఆర్‌సీపీ పాలనపై బుదరచల్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో వైయస్‌ఆర్‌సీపీ ఎమ్మెల్సీలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ గత వైయస్‌ఆర్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన స్కాంలపై చర్చించాలంటూ అధికార పక్షం పట్టుబట్టడం వెనుక కుట్ర దాగి ఉందని అన్నారు. అసలు విచారణే జరగకుండా కేవలం ఆరోపణలను స్కామ్‌లుగా చిత్రీకరించి వైయస్‌ఆర్‌సీపీ పాలనపై విషం చిమ్మేందుకు ప్రయత్నించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

లేనిది ఉన్నట్లుగా... ఉన్నది లేనట్లుగా చిత్రీకరించడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య.

మిగతా 2లో



2 మంగళవారం మార్చి 18 2025

ప్రజాభూమి

## వైవీ సుబ్బారెడ్డి ఇంట విషాదం

వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం

ఈ తెల్లవారుజామున కన్నుమూసిన యర్రం పిచ్చమ్మ

రేపు మేదరమెట్లలో అంత్యక్రియలు

ప్రజాభూమిప్రతినిధి,ఒంగోలు:-

వైసీపీ రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి కుటుంబంలో విషాదం నెలకొంది. వైవీ సుబ్బారెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి యర్రం పిచ్చమ్మ నేడు తెల్లవారు జామున ప్రకాశం జిల్లా ఒంగోలులో కన్నుమూశారు. ఆమె వయసు 85 సంవత్సరాలు.పార్లమెంటు సమావేశాల కోసం ఢిల్లీలో ఉన్న వైవీ సుబ్బారెడ్డి... తల్లి మరణవార్తతో హుటాహుటీన ఒంగోలు బయల్దేరారు. వైవీ తల్లికి రేపు మేదరమెట్లలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. వైసీపీ అధినేత జగన్... యర్రం పిచ్చమ్మ భౌతికకాయానికి నివాళులు అర్పించనున్నారు. వైఎస్... వైవీ సుబ్బారెడ్డి కుటుంబాల మధ్య బంధుత్వం ఉన్న సంగతి తెలిసిందే.

# 10 సూత్రాలు నిర్దేశించుకున్నాం.. స్వర్ణాంధ్ర విజన్ వైపు అడుగులేస్తున్నాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విజన్ డాక్యుమెంట్‌పై శాసనసభలో లఘు చర్చ జరిగింది. విజన్ డాక్యుమెంట్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు. ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని సీఎం వెల్లడించారు. దూరదృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. 1990ల్లో సమైక్య ఆంధ్రప్రదేశ్‌కు విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేసారు. చెప్పిన దానికంటే ఎక్కువ ప్రయోజనమే ఉమ్మడి రాష్ట్రానికి కలిగిందన్నారు.2047 వికసిత్ భారత్‌ను ప్రధాని మోదీ అమలు చేస్తున్నారు. అందుకే ఏపీ కూడా అభివృద్ధి దిశగా అడుగులేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ రూపొందించామని తెలిపారు. ఎమ్మెల్యేలను భాగస్వాములు చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్లను కూడా రూపొందించామన్నారు. 2047 నాటికి ఏపీ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారటమే లక్ష్యమని స్పష్టం చేసారు. అలాగే 308 లక్షల కోట్ల రాష్ట్రస్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు చేశామన్నారు.ప్రతీ ఏటా 15 శాతం వృద్ధి రేటుతో 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వ్యాఖ్యానించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు సాధించేలా లక్ష్యం పెట్టుకున్నామని తెలిపారు. మొత్తంగా జీఎస్డీపీ 18 ,65,704 కోట్ల మేర , తలసరి ఆదాయం 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఇంగ్లీష్ అనేది కేవలం కమ్యూనికేషన్ భాష మాత్రమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మాతృభాషలో చదివి రాణించిన వారే ఎక్కువ అని అన్నారు. భాష ద్వేషించడానికి కాదు ఉపాధి కోసం ఎన్నో భాషలు నేర్చుకోవాలన్న సీఎం, దీనిపై లేని పోని రాజకీయాలు చేయటం సరికాదని హితవు పలికారు. నియోజకవర్గాల వారీగా విజన్ అమలు జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే చైర్మన్‌గా ఈ కమిటీ నియామకం అవుతుందన్నారు. ఒక ఎంబీఏ చదివిన నిపుణుడ్ని కూడా విజన్ అమలు కోసం నియమిస్తామని సీఎం తెలిపారు. అలాగే ఈ విజన్ లక్ష్యాల సాధన కోసం ర్యాంకింగ్ లు కూడా ఉంటాయన్నారు.ప్రతీ మూడు నెలలకూ కలెక్టర్ల కాన్ఫరెన్సులో దీనిపై సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ పై సర్వేలు కూడా నిర్వహించి అభిప్రాయాలు తెలుసుకుంటామన్నారు. రియల్ టైమ్ పీ4 డాష్ బోర్డు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రజలను కూడా రియల్ టైమ్ లోనే భాగస్వామ్యులను చేస్తున్నామని సీఎం వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను తీసుకునే నిర్ణయాల్లో మార్పు చేర్పులు చేస్తామన్నారు. పీ4ను ఉగాది రోజు నుంచి ప్రారంభించాలని నిర్ణయించామన్నారు. మొత్తంగా 35 లక్షల మంది పేదరికంలో ఉంటే మొదటి దశలో 20 లక్షల మంది రెండో దశలో 15 లక్షల మందిని పెడతామన్నారు. వీరికి చేయూత ఇచ్చేందుకు వీలుగా జాబితాను కూడా సిద్ధం చేస్తామన్నారు. నియోజకవర్గాల వారీగా పీ4 కార్యక్రమం సక్రమంగా అమలు కావాలని తెలిపారు. 2029న ప్రజలకు ఏం చేస్తామో చెప్పి ఎన్నికలకు వెళదామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పథకం పేరుతో 250 కోట్ల స్కాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైసీపీ హయాంలో ఉపాధి హామీ పథకంలో భారీగా అవినీతి జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అసెంబ్లీ వేదికగా ఆరోపించారు. ఉపాధి హామీ నిధుల దుర్వినియోగంపై అసెంబ్లీలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మొత్తం రూ.250 కోట్ల అవినీతి జరిగినట్లు అధికారులు ఇచ్చిన నివేదికల ద్వారా వెల్లడైందని స్పష్టం చేశారు. అయితే ప్రస్తుతానికి ఎలాంటి ఆధారాలు లభించలేదని.. 75 లక్షల పైచిలుకు నిధులు రికవరీ చేశామన్నారు.శాసనసభ సమావేశాలు ప్రారంభం అయిన తర్వాత ఉపాధి హామీ పథకం అవినీతిపై పలువురు సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. ఈ క్రమంలోనే స్కీంలో అవినీతి ఇష్యూ ? ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అంటూ లేవనెత్తారు. దీంతో పంచాయితీ రాజ్ శాఖమంత్రి పవన్ ఈ వ్యవహారంపై సుదీర్ఘంగా వివరణ ఇచ్చారు. ప్రభుత్వం ఇప్పటివరకు 564 మండలాల్లో ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్ నిర్వహించిందని తెలిపారు. ఈ పరిశీలనలో అనేక అవకతవకలు బయటపడ్డాయని వెల్లడించారు.ఉపాధి హామీ పథకం కింద ఖర్చు చేసిన నిధులపై అనుమానాస్పద లావాదేవీలు జరిగినట్లు గుర్తించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం ద్వారా వచ్చిన నిధులు లబ్ధిదారులకు చేరకుండా కొందరు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లాయని డిప్యూటీ సీఎం ఆరోపించారు. ఇక ఇప్పటికే మొదలైన ఆడిట్ ప్రక్రియను మరింత వేగవంతం చేసి ఈ నెలాఖరు లోగా మిగిలిన మండలాల్లో కూడా పూర్తి చేస్తామని వివరించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఉపాధి హామీ పనులను సమీక్షించి, అవినీతికి కారణమైన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కర్నూలు జిల్లాలో ఉపాధి హామీ పథకం దుర్వినియోగం జరిగినట్టు ఫిర్యాదు అందిందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు కీలక పాత్ర పోషించినట్టు తేలడంతో విధుల నుంచి సస్పెండ్ చేశామన్నారు. 25 మండలాలకు గాను 16 మండలాల్లో అక్రమాలు జరిగాయని చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు. అంతే కాకుండా ఉపాధి హామీ కూలీలకు వేతనాల పెంపు అంశం కేంద్రం పరిధిలో ఉంటుందని గుర్తుచేశారు. ఇప్పటికీ పలు స్థాయిలో ఉన్న దాదాపు 520 మందిని గుర్తించామని.. వారిలో 31 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు, కొంతమంది సీనియర్ ఉద్యోగులు ఉన్నట్లు తేలిందన్నారు. మిగతా వారిపై విచారణ జరుగుతోందన్నారు. సోషల్ ఆడిట్, విజిలెన్స్, క్వాలిటీ కంట్రోల్ స్థాయిలో సరైన అధికారులను నియమించామన్నారు పవన్.అంతకు ముందు ఎమ్మెల్యే లోకం మాధవి మాట్లాడుతూ.. ఏపీవోలు, టెక్నికల్ అసిస్టెంట్స్, ఫీల్డ్ అసిస్టెంట్లు ఈ ముగ్గురు ఒక గ్రూపుగా ఏర్పడి కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడినట్టు సభ దృష్టికి తెచ్చారు. అలాగే జాబ్ కార్డు అవకతవకలు, సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. తమ నియోజకవర్గంలో కూడా కోట్లాది రూపాయల అవినీతి జరిగిందని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ తెలిపారు. దీనిపై శాఖపరమైన విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి అనుసంధానంగా15 రహదారుల నిర్మాణం


ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:-

ఉత్తరాంధ్రలో కీలకమైన భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వచ్చే ఏడాదిలో అందుబాటులోకి రానుంది. ఈ నేపథ్యంలో విశాఖ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి పెరగకుండా దీనికి అనుసంధానం చేస్తూ మాస్టర్ ప్లాన్‌లో భాగంగా 15 అత్యంత ప్రాధాన్యత కలిగిన రహదారుల నిర్మాణానికి ప్రతిపాదించామని వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కె.ఎస్.విశ్వనాథ్ తెలిపారు.వీఎంఆర్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వీఎంఆర్‌డీఏ పరిధిలోని అన్ని నియోకజవర్గాల్లోనూ అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.పదిహేను రహదారుల్లో ఇప్పటికే మారికవలస రహదారి నిర్మాణం పూర్తైందని, మిగిలినవి జూన్-2026 వాటికి పూర్తి చేస్తామన్నారు. గతంలో రూపొందించిన వీఎంఆర్డీఏ బృహత్తర ప్రణాళిక (మాస్టర్ ప్లాన్) -2042పై అనేక ఫిర్యాదులు, అభ్యంతరాలు వస్తున్నాయని, వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ప్లాన్‌లోని తప్పులను సవరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

## చేనేత కార్మికులకు ఫ్రీ కరెంట్

మొదటిపేజీ తరువాయి

వైఎస్సార్ తాడిగడప మున్సిపాలిటీ పేరు తాడిగడపగా మార్పు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుంది. నంబూరులోని వీవీఐటీయూకు ప్రైవేట్ వర్సిటీ హోదా కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇవే కాకుండా సీఎం కార్యాలయంలో ముగ్గురు ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల పోస్టులకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. మరోవైపు 2047 కల్లా రాష్ట్ర తలసరి ఆదాయం రూ.55లక్షలు ఉండాలని, 2.4 ట్రిలియన్ల ఆర్థిక వ్యవస్థకు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ.. దేశంలో అధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రం తెలంగాణ అని చెప్పారు. వికసిత్ భారత్-2047 కల్లా దేశం 30 ట్రిలియన్ డాలర్ల జీడీపీకి చేరాలన్నారు. రాష్ట్రంలో నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్ అమలుపరిచే బాధ్యత ఎమ్మెల్యేలదే అని చెప్పారు. ఉమెన్ వర్క్ ఫోర్స్ పెరిగితే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమని సీఎం తెలిపారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే వసంత

ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు ప్రజా భూమి ప్రతి నిధి

జి.కొండూరు మండల పరిధిలోని కుంటముక్కల గ్రామ మాజీ సర్పంచి పల్లెర్లమూడి వెంకట రాజేంద్ర వరప్రసాద్ (బాలాజీ)కుమారుడు శ్రీనివాసరావు వివాహం, లక్ష్మీ చైత్ర తో శనివారం జరిగగా, వివాహాన్ని పురస్కరించుకుని సత్యనారాయణ స్వామి వారి వ్రతాన్ని కుంటముక్కల గ్రామంలోని వారి నివాసంలో సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మైలవరం నియోజవర్గం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# వీఆర్ పోలీసుల శాలరీలను పరిశీలిస్తున్నాం :హోం మంత్రి అనిత

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వేకెన్సీ రిజర్వ్ (వీఆర్)లో ఉన్న పోలీసు సిబ్బందికి వేతనం పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు చెల్లించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు హోం మంత్రి అనిత పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ సర్కార్ కక్షసాధింపు చర్యల్లో భాగంగా పెద్దఎత్తున పోలీసులను వీఆర్‌లోకి పంపినట్లు చెప్పారు. వారికి అప్పటివరకు ఇస్తోన్న వేతనాలను ఇవ్వకుండా నిలిపి వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం మనవతా దృక్పథంతో ఆలోచించి వారందరికీ జీతం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని తెలిపారు. పోలీసు సిబ్బందిని వీఆర్‌లో ఉంచడంపై శాసనమండలిలో ప్రశ్నోత్తరాల్లో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.ఎక్కువ మంది పోలీసులను వీఆర్‌లో ఎక్కువ కాలం కొనసాగించడం వల్ల ఉద్యోగులు, వారి కుటుంబాలు అవస్థలు పడుతున్నట్లు పలువురు వైఎస్సార్సీపీ సభ్యులు పేర్కొన్నారు. దీనిపై అనిత స్పందిచారు. వీటన్నింటికి వైఎస్సార్సీపీ ప్రభుత్వ వైఖరే కారణమని తెలిపారు. గత సర్కార్ కక్షపూరితంగా కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ అధికారి వరకు వేకెన్సీ రిజర్వ్‌లో పంపి వేధించిందని చెప్పారు. ఇందులో భాగంగా పోలీసులను 3 నుంచి 4 ఏళ్లు వీఆర్‌లోకి పంపి వేతనాలు ఆపిందన్నారు. దీంతో పాటు సరెండర్ లీవులు కూడా ఇవ్వలేదని అనిత వివరించారు.ఉద్యోగులు ఎవ్వరిని కూటమి ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయదని అనిత పేర్కొన్నారు. పరిపాలనలో భాగంగానే కొంత మంది పోలీసులను వీఆర్‌లో ఉంచినట్లు చెప్పారు. అంతే కానీ వారిపై కక్ష సాధింపు కాదన్నారు. జూన్ 2024 నుంచి 199 మంది వీఆర్‌లో ఉన్నట్లు తెలిపారు. పరిపాలన పరమైన కారణాలతో వేకెన్సీ రిజర్వ్‌లోకి వెళ్లిన ఉద్యోగిపై వీఆర్‌ను ఎత్తివేయగానే పెండింగ్‌లో ఉన్న వేతనం అంతా ఇస్తున్నట్లు అనిత స్పష్టంచేశారు.

## వైసీపీ పై బుదరచల్లేందుకు ప్రభుత్వ యత్నం

మొదటిపేజీ తరువాయి

అలాగే ఈ రోజు స్కామ్‌లపై చర్చ అంటూ మండలిలో అధికారపక్షం హంగామా చేసింది. రాష్ట్ర విభజన తరువాత నుంచి ఇప్పటి వరకు అంటే 2014-24 వరకు జరిగిన స్కామ్‌లపై చర్చించాలని వైయస్ఆర్‌సీపీగా ప్రభుత్వాన్ని కోరాం. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం కేవలం వైయస్ఆర్‌సీపీ పాలన అంటే 2019-24 వరకు మాత్రమే చర్చకు సిద్ధమని ప్రకటించింది. అసలు గత అయిదేళ్ళ పాలనలో జరిగిన వాటిపైన కూటమి ప్రభుత్వం ఈ పదినెలల్లో పలు ఆరోపణలు మాత్రమే చేసింది. ఈ ఆరోపణలపై దర్యాప్తు కూడా పూర్తి కాలేదు, నిరూపణ జరగలేదు. అటువంటప్పుడు వైయస్ఆర్‌సీపీ పాలనలో స్కామ్‌లు అంటూ మీరు చేసిన తప్పుడు ఆరోపణలపైన సభలో ఎలా చర్చిస్తారని అధికారపక్షాన్ని నిలదీశాం. 2014-19 మధ్య తెలుగుదేశం పాలనలో పలు కుంభకోణాలు జరిగాయి. వాటిపై కేసులు కూడా నమోదయ్యాయి. దర్యాప్తు కూడా పూర్తయ్యింది. వాటిపై మాత్రం చర్చకు వచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించడం లేదు. ఇది కూటమి ప్రభుత్వ ద్వందవైఖరి కాదా? స్కామ్‌లపై చర్చకు వైయస్ఆర్‌సీపీ సిద్దంగా ఉంది. ప్రజలకు వాస్తవాలను వెల్లడించేందుకు సుముఖంగా ఉంది. కానీ దురుద్దేశపూర్వకంగా చర్చను గత ప్రభుత్వ కాలానికే పరిమితం చేయాలని చూడటం దుర్మార్గం. దీనికి నిరనసగా మండలి నుంచి వాకౌట్ చేశాం.

## బెంగాల్‌లో మమతా బెనర్జీ శాంతిభద్రతలను కాపాడలేకపోయారు

మొదటిపేజీ తరువాయి

కానీ ఆమె నేతృత్వంలోని ప్రభుత్వం బెంగాల్‌లో జరిగిన రెండు వర్గాల మధ్య పోరును అడ్డుకోలేకపోయిందని యోగి ఆదిత్యనాథ్ చురక అంటించారు.మహా కుంభమేళాలో 66 కోట్లకు పైగా భక్తులు పాల్గొన్నారని, కానీ ఒక్క నేరం జరగలేదని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించే సామర్థ్యం యూపీ ప్రభుత్వానికి ఉందని ఆయన అన్నారు.

కానీ బెంగాల్‌లో హింసాత్మక ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. యూపీలో హోలీ వేడుకలను ఆనందంగా నిర్వహించామని, బెంగాల్‌లో మాత్రం పండుగ సమయాల్లో కర్ఫ్యూను విధిస్తున్నారని విమర్శించారు.అయినప్పటికీ నేరాలను నివారించలేకపోయారని అన్నారు. ప్రజల మనోభావాలను గౌరవించాలని అన్నారు. చెడు మనస్తత్వం కలిగిన వ్యక్తులతో కలిసి పనిచేస్తే మంచి ఫలితాలు రావని ఆయన అన్నారు. పాలన అంటే విభజించడం కాదని గుర్తించాలని అన్నారు.

# గొలుసు దొంగ అరెస్టు

ప్రజా భూమి పలాస:

పలాసలో ఈనెల 12వ తేదీన కిడ్నీ ఆసుపత్రి ఎదురుగా పాత జాతీయ రహదారిపై బస్సు కోసం వేచి ఉన్న ఓ మహిళకు లిఫ్టు ఇచ్చి ఆమె మెడలోని బంగారపుస్తుల తోడును దొంగలించిన విషయం తెలిసిందే బాధితుల ఫిర్యాదు మేరకు పలాస పురుషోత్తపురం కాలనీకి చెందిన బంగారు బండి పృద్వి అనే యువకుడిని అదుపులోకి తీసుకున్నారు దోచుకున్న బంగారాన్ని స్వాధీన పోర్చుకున్నారు ఇది ఎలా ఉండగా బంగారు బండి ప్రదీప్ విశాఖపట్నంలో ఐటిఐ చదువుతూ సగంలో చదువు ఆపివేసి పురుషోత్తపురంలో ఇంటి వద్దనే ఉంటున్నాడు ఆన్లైన్లో బెట్టింగ్ యాప్లలో డబ్బులు బెట్టింగ్ పెట్టి ఆడుతూ ఉంటాడు సుమారు రూ. 1.10 .000/తన అమ్మగారి అకౌంట్ నుండి తనకు ట్రాన్స్ఫర్ చేసుకుని తీన్ పత్తి యాప్ లో పోగొట్టుకున్నాడు ఈ విషయం వాళ్ళ అమ్మకు తెలియక ముందే ఏదైనా దొంగతనం చేసి డబ్బులు ఇచ్చేయాలనుకున్నాడు ఈ క్రమంలో 11/3/ 2025 ది నా పలాసలో రైల్వే కాలనీలో ఉంటున్న తన బాబాయ్ అయిన రోశవ కిరణ్ కుమార్ ఇంటికి తన స్కూటీపై వచ్చి పలాస ఏదైనా దొంగతనం చేయాలి అనుకున్నాడు 12/3/2025 దిన ఫిర్యాది పలాస కిడ్నీ హాస్పిటల్ లో ఉన్నతన భర్త వద్ద నుండి బయటకు వచ్చి కోసంగిపురంలో గల తన ఇంటికి బట్టల కోసం వెళ్ళుటకు పెంట భద్ర జంక్షన్ వద్ద ఉండగా బంగారు బండి ప్రదీప్ ఫిర్యాదుని తన మెడలో ఉన్న బంగారాన్ని చూసి ఎలాగైనా దొంగతనం చేయాలి అనుకొని లిఫ్ట్ ఇస్తానని చెప్పి స్కూటీ ఎక్కించుకొని జిమ్ కాలనీ దగ్గరలో గల శివాలయం పక్కకుండా వెళ్లి మట్టి రోడ్డులోకి తీసుకువెళ్లి మెడపై కత్తి పెట్టి బలవంతంగా తన మెడలో ఉన్న బంగారు వస్తువులను తెంపుకొని స్కూటీలో పారిపోయాడు తరువాత పలాస లో గల తన బాబాయి రోసవ కిరణ్ కుమార్ కు దొంగతనం విషయం చెప్పి బంగారు వస్తువులు ఇచ్చి అమ్మమని చెప్పి కొంత డబ్బులు తన



వాటాకు తీసుకొని మిగతావి తనకు ఇచ్చేయమని చెప్పగా రోసో కిరణ్ కుమార్ తన స్నేహితుడైన రిల్లి వీధి పలాస కు చెందిన బంగారు వస్తువులు తయారు చేసే పవర్ రంజిత్ కు దొంగతనం విషయం చెప్పి కొంత కమిషన్ తీసుకోమని చెప్పి మిగతా డబ్బులు ఇవ్వమని అడగగా పవర్ రంజిత్ రూ 1.77.000/ ఉంచుకొని మిగతా రూ 1.50.000/కు ఇచ్చినాడు డబ్బులు కూడా ఆన్లైన్ బెట్టింగ్ లో కొంత పోగొట్టుకొని మిగతా డబ్బులు సొంత ఖర్చులకు వాడుకున్నాడు మరల డబ్బులు అవసరమయి తన బాబాయ్ రాసో కిరణ్ కుమార్ కు రూ 10.000/అడగాలని 16/3/2025 దున ఇచ్ఛాపురంలో బయలుదేరి పలాస స్కూటీ లో వస్తుండగా పోలీసులకు పట్టుబడ్డాడు

అక్టోబర్,



ప్రజాభూమి



# తొలిరోజు ప్రశాతం-నూరు శాతం హాజరు

## డిఇవో రమేష్ పరిక్షా కేంద్రాలు తనిఖీలు



ప్రజాభూమి కాజులూరు.

సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమై పదవతరగతి పరిరక్షకులకు కాజులూరు మండల పరిధిలో నూరు శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.దీంతో మండలంలో కాజులూరు,గొల్ల పాలెం, కుయ్యేరు పరిక్షా కేంద్రాల్లో తొలిరోజు ప్రశాంతంగా ముగిసింది.580మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై తెలుగు పరిక్షను ఉత్సాహం వ్రాసారు.ఈసందర్బంగా మండల విద్యాశాఖ అధికారి డి.డేవిడ్ మాట్లాడుతూ ఈ రోజు జరిగిన తెలుగు పరీక్ష ప్రశాంతంగా జరిగిందన్నారు.పరీక్షా కేంద్రాల పరిశీలనలో లోపాలు లేకుండా చూస్తునన్నామని,ఎప్పటికప్పుడు సిఎస్,డివోలతో కాంటాక్ట్ లో ఉండి సమాచారం తెలుసుకుంటునతనట్లు ఆయన అన్నారు.ఇదిఇలా ఉండగా మండలంలో జరిగిన పరీక్షా కేంద్రాల్లో కాకినాడ డిఇవో టి.రమేష్ తనిఖీ చేసారు అలాగే మండల విద్యాశాఖ కార్యాలయంలో కూడా ఆయన విజిటింగ్ చేసి విద్యాశాఖకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## మంజేరు విధ్యార్ధులకు సర్పంచ్ ఆటో సౌకర్యం.



కాజులూరు మండలం మంజేరు ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులకు రవాణా సౌకర్యం లేకపోవడంతో ఆ గ్రామ సర్పంచ్ గుంటూరి అప్పారావు ఆటో సౌకర్యం కల్పించారు.దీంతో ఆయన ఏర్పాటు చేసిన ఆటోలు ఎక్కి విద్యార్థులు గొల్లపాలెంలో ఏర్పాటు చేసిన పరిక్షా కేంద్రానికి సకాలంలో చేరి పరిక్ష ప్రశాంతంగా వ్రాసారు.ఈసందర్బంగా సర్పంచ్ అప్పారావు అని ఆగ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# ప్రశాంతంగా పది పరీక్షలు ప్రారంభం

ప్రజాభూమి,వి.ఆర్.పురం



మండలంలోని రెండు సెంటర్లలో సోమవారం ప్రారంభమైన పది పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా జరిగాయి. మండల కేంద్రంలోని విఆర్ పురం జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొత్తం తెలుగు పరీక్షకు 135 విద్యార్థులకు,134 మంది విద్యార్థులు పరీక్షకు హాజరై ఒక విద్యార్థి గైరుహాజరు అయ్యారు. అలాగే సున్నంవారిగూడెం ఆశ్రమ పాఠశాల లో మొత్తం 122 మంది విద్యార్థులకు తెలుగు పరీక్షకు హాజరైన విద్యార్థులు 121 పరీక్షకు హాజరై ఒకరు గైరుహాజరు అయ్యారు. జరిగిన పరీక్షలు అధికారుల పర్యవేక్షణలో, పోలీసు బందో బస్తు మధ్య ప్రశాంతంగా జరిగాయి.

# చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి.

ప్రజాభూమి ,కాజులూరు.



కాజులూరు రెవిన్యూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహాశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ కోరారు. సోమవారం రెవిన్యూ కార్యాలయ ఆవరణలో సిబ్బంది ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహాశీల్దారు రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న తరుణంలో విరివిరిగా చలివేంద్రాలు ఏర్పాటు చెయ్యాల్సి ఉందన్నారు. ఇందుకోసం దాతలు ముందుకు రావాలన్నారు. రెవిన్యూ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ద్వారా కార్యాలయానికి వచ్చే సందర్శకులతోపాటు స్థానికులకు, ప్రయాణికులు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## పది పరీక్షలకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సు కృతజ్ఞతలు తెలిపిన ప్రధానోపాధ్యాయుడు జనార్ధన్ రావు, తల్లిదండ్రులు

ప్రజా భూమి ప్రతినిధి ఐ.పోలవరం




పదో తరగతి పబ్లిక్ పరీక్షలు సందర్భంగా జిల్లా కలెక్టరు రావిరాల మహేష్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీమ్ భాష సహకారంతో పదోతరగతి విద్యార్థుల సౌకర్యార్థం జి.మూల పొలం,వేమవరం నుంచి ఐ.పోలవరం వరకు ఒక ఆర్టీసీ బస్సును ఏర్పాటు చేశారు.దీనిపై తహాశీల్దారు సిహెచ్ విజయశ్రీ ,ఎంపీడీవో డి ఎల్ ఎస్ శర్మ ,ఎంఈఓలు 1 కొండారెడ్డి,ఎంఈఓ 2 సురేష్ బాబు జి.మూల పాలెం ప్రధానోపాధ్యాయులు కే.జనార్ధన్ రావు మండల పెద్దలు అందరూ కలెక్టరు డీఈఓ,ఆర్టీసీ రీజినల్ మేనేజర్,డిపో మేనేజర్ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని వినతి.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఏపీ స్టేట్ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు అసోసియేషన్ అధ్యక్షుడు కె.పద్మనాభం,ప్రధాన కార్యదర్శి టి. నూకరాజు కలెక్టరేట్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూగత 2023 జూలై మొదటి తేదీ నుండి పి ఆర్సీ. కమీషన్ ఏర్పాటు చేయవలసివున్నదని,కాని ఇంత వరకు ఏర్పాటు చేయలేదన్నారు.తక్షణం పీఆర్సీ కమీషన్ ఏర్పాటు చేసి కమీషనర్ని నియమించి ఐఆర్ ప్రకటించాలని కోరారు. రావలసిన డిఆర్. బకాయిలు,పీఆర్సీ. బకాయిలు వెంటనే ఇప్పించాలన్నారు. సొమ్ము తీసుకోకుండానే చాలామంది మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గత పీఆర్సీలో తగ్గించిన అదనపు క్వాంటం పెన్షన్ పూర్వ పద్ధతిలో 70 సంవత్సరముల వయసు కలిగిన వారికి 10 శాతం 75 సంవత్సరములు దాటిన వారికి 15 శాతం పునరుద్ధరణ చేసి ఇవ్వాలన్నారు.ఈహెచ్ఎస్ కార్డుపై వైద్యం చేయలేమని హాస్పిటల్ వారు చెబుతున్నారు. మెడికల్ రీఎంబర్స్మెంట్ పై చేయించుకొనమంటున్నారన్నారు. ఆర్థిక వెసులుబాటు లేక చాలా మంది చేయించుకో లేక పోతున్నారని వెంటనే తగిన చర్యలు తీసుకుని ఈహెచ్ఎస్ కార్డుపై క్యాష్ లెస్ వైద్యం పూర్తి స్థాయిలో అందేలా చూడాలన్నారు.వయోవృద్ధులైన తమ సమస్యలు పరిష్కరించి జీవితాలలో కూడా వెలుగు నింపమని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శేషాచలం ఓ జీవ నిధి: విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశంగాజీవవైవిద్యం:విజయ్ కుమార్..!

## జీవవైవిధ్య బాధ్యత అటవీ శాఖ తోపాటు ప్రజలు తీసుకోవాలి: డి ఎఫ్ ఒ..

ప్రజాభూమి,చంద్రగిరి(తిరుపతి)



శ్రీవేంకటేశ్వరవిశ్వవిద్యాలయంలోఏపీబయోడైవర్సిటీ చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ముఖ్యఅతిది గా వర్సిటీ ఎన్ఎస్ఎస్ బ్యూరో కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ యాదవ్, అక్షర ఫౌండేషన్ అధినేత హరిబాబు సంయుక్తంగా నిర్వహించిన "శేషాచలం జీవవైవిద్యం" సదస్సు సోమవారం ఎస్వియు సేనట్ హాల్ నందు జరిగింది. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ జీవ వైవిధ్యం పట్ల విద్యార్థి దశ నుంచి అవగాహన పెంపొందించాలని, దీని కనుగుణంగా ప్రస్తుత విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్లి కరికులంలో జీవవైవిధ్యం పై పాఠ్యాంశాలు చర్చేందుకు కృషి జరుగుతుందన్నారు. శేషాచలం తాను చిన్నప్పటి నుంచి చూస్తున్నానని ఇక్కడి ఉన్నవనరులుప్రత్యేకమైనవనిముఖ్యంగాఅంతరించిపోతున్న కొన్ని జీవజాలం శేషాచలంకొండలుఆవాసం గా ఉన్నాయన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నగరాలలో జీవవైవిద్య అడవులు పెంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. ఈ క్రమంలో తిరుపతి నందు జీవవైవిద్య అడవిని ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే కలెక్టర్ తో మాట్లాడామని తెలియజేశారు .జిల్లాఅటవీశాఖఅధికారి వివేక్ మాట్లాడుతూ రాయలసీమలో నీటి వనరులుఉన్నఏప్రాంతమైన జీవవైవిద్యంతోపాటు దైవసన్నిధిగా వెలసిల్లుతున్నదని అలానే శేషాచలం జీవవైవిధ్యానికి ప్రతీక అని, దాని రక్షణ బాధ్యత అటవీ శాఖదే అన్నారు.వర్సిటీ విసి అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు మాట్లాడుతూ జీవవైవిద్యానికి విశ్వవిద్యాలయ పరంగా కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో తుడా కార్యదర్శి డా వెంకట్ నారాయణ మాట్లాడుతూ వర్సిటీ ఆంత్రోపాలజీ విద్యార్థిగా, పరిశోధికుడిగా శేషాచలంలో వైవిధ్య భరితమైన జీవజాతి తో పాటుపురాతనమానవజాతి సంచరించిన ఆనవాళ్లు లభించి ఉన్నాయన్నారుసామాజికవేతలు పి నవీన్ కుమార్ రెడ్డి, కేఎన్ బాలాజీ, శ్రీవత్స, రమణ తదితరులు మాట్లాడుతూ శేషాచలంలో గల తిరుమలలో వృక్ష సంపదని అటవీ భూములను ధ్వంసం చేసి, నూతన నిర్మాణాల కోసం తిరుమలను కాంక్రీట్ జంగల్ గా మార్చొద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డా. పత్తిపాటి వివేక్, డా చంద్ర, ఆచార్య కామాక్షమ్మ, ఎన్ఎస్ఎస్ అధికారులు ఆచార్య మునేంద్ర, పూతాని శరత్ బాబు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగ ఓట్ల నమోదులో చంద్రగిరి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉంది: పులివర్తి సుధా రెడ్డి..

## తిరుపతిఆర్డీవోకార్యాలయంలోఅఖిలపక్ష సమావేశం..!

ప్రజాభూమి,చంద్రగిరి:



తిరుపతి ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి హాజరయ్యారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో అనేక అక్రమాలు, దౌర్జన్యాలు, దందాలు జరిగాయని దానికి అప్పటి అధికారులు కూడా సహకరించారని ఆవిడ తెలిపారు. మరి ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో దొంగ ఓట్లు నమోదు ప్రక్రియ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా జరిగిందని మండిపడ్డారు. గత వైసిపి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ప్రజా శ్రేయస్సు మరిచి అడ్డదారిలో అందలం ఎక్కాలనే ఉద్దేశంతోనే విపరీతంగా దొంగ ఓట్లను చేర్చారని ఆమె దుయ్యబట్టారు. జీరో డోర్ నెంబర్ నుంచి మొదలై చనిపోయిన వారిపై కూడా నకిలీ ఓట్లను నమోదు చేయించిన ప్రక్రియ ఒక్క చెవిరెడ్డి కే దక్కుతుందని అన్నారు. గత వైసిపి పాలనలో నిరుద్యోగుల ఓట్లు, బదిలీ పై వెళ్లిన ఉద్యోగులు, ఇల్లు మారినకుటుంబాలు ,ప్రైవేటు కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులపై కూడా నకిలీ ఓట్లను నమోదు చేయించిన ఘనత చెవిరెడ్డికి దక్కుతుందని దీనిపై గత వైసిపి పాలనలోనే మా కుటుంబం ప్రాణాలకు తెగించి పోరాడింది. మాతో పాటుగా, కూటమి ప్రభుత్వ నాయకులు ఆధారాలతో సహా అధికారులకు ఇచ్చినా స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వంలోనైనా అధికారులు స్పందించి ఇలాంటి దొంగ ఓట్లను త్వరితగతంగా తీసేసి తప్పులు లేని ఓటర్ల జాబితాను సిద్ధం చేయాల్సిందిగా ఆమె అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## నన్నయ హెల్త్ సెంటర్ అభివృద్ధికి 15 లక్షలు విరాళం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




ఆదికవి నన్నయ యూనివర్సిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధికి తోట హరిబాబు జ్ఞాపకార్థం వారి కుమారుడు డా.తోట సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించినట్లు వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కాకినాడ కు చెందిన ఎలైట్ నేచురల్ ఆయిల్స్ అండ్ ఫ్యూయెల్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ టి.సుబ్రహ్మణ్యం సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీలో జరిగిన అంతర్జాతీయ సెమినార్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ తో విశ్వవిద్యాలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై ఆయన చర్చించారు. యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ అభివృద్ధికి తన వంతు సహాయంగా రూ. 15 లక్షలు విరాలంగా ఆయన ప్రకటించారు. దీనిపై వీసీ స్పందించి అంతర్జాతీయ సదస్సులో సుబ్రహ్మణ్యం దాతృత్వాన్ని ప్రశంసించారు. అతిథిగా వచ్చిన సుబ్రహ్మణ్యం రూ. 15 లక్షలు విరాళంగా ప్రకటించడం గొప్ప విషయం అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీలోని హెల్త్ సెంటర్ ను విస్తరించి అభివృద్ధి చేయడానికి ఈ నిధులు ఉపయోగిస్తామన్నారు. మనకు ఉన్న దానిలో గుప్పెడు ఇతరులకు ఇస్తే దేవుడు మనకు మరింత ఇస్తారని చెప్పారు. సుబ్రహ్మణ్యం మంచి మనస్సుకు విశ్వవిద్యాలయం తరుపున ఆయన్ను సన్మానించి వీసీ అభినందించారు.

## బాటచారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రం: ఎంపీపీ చలగల్ల

ప్రజాభూమి గండేపల్లి.




గండేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణ బయట చలి వేంద్రం మండల పరిషత్ అధ్యక్షులు చలగళ్ళ పద్మనాభుడు ( దొరబాబు) మరియు ఎంపీడీఓ శ్రీమతి నాతి బుజ్జి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి కాలం వల్ల ఎండలు క్రమంగా పెరుగుతుండటంతో వివిధ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు, నేషనల్ హైవే పై ప్రయాణించే ప్రయాణికులకు దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మొదటి రోజు కావున ఈ రోజు చల్లని మజ్జిగ పంపిణీ చేసియన్నారు. ప్రతీ రోజూ ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకూ జూన్ మొదటి వారం వరకూ ఈ చలివేంద్రం కొనసాగుతుందనీ, బాటసారులు, ప్రజలు ఎవరైనా ఈ చలివేంద్రాన్ని ఉపయోగించుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమము లో కార్యాలయ ఏ.ఓ. కె.చంద్రరావు , ఎంఈఓ నాయక్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అనంత"లో 22 నుంచి మూడు రోజులు మిల్లెట్ మేళా

## - జయప్రదం చేయాలని ఎఫ్ఎకాలజీ డైరెక్టరు వై.వి.మల్లారెడ్డి పిలుపు

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



'మన పంటలు, మన వంటలు, ఆరోగ్యం' అన్న మూడు ప్రధానమైన అంశాలను దృష్టిలో పెట్టుకుని అనంతపురం నగరంలో మిల్లెట్ మేళా నిర్వహిస్తున్నామని, ఈ నెల 22 నుంచి 24వ తేదీ వరకు ఈ మేళాను ఉంటుందని ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టరు వైవి.మల్లారెడ్డి తెలిపారు. నగరంలోని ఎఎఫ్ ఎకాలజీ కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన మేళ నిర్వహణ సన్నాహక సమావేశంలో "సుస్థిర వ్యవసాయ వేదిక" ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మూడు రోజుల కార్యక్రమ వివరాల పోస్టరును విడుదల చేశారు. అనంతరం వైవి.మలారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, చిరుధాన్యల సాగులో రైతులతో కలసి పని చేస్తున్న అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం కలిపి ఈ నెల 22వ తేది నుంచి ఈ నెల 24వ తేది వరకు అనంతపురం నగరంలోని పోలీసు కన్వెన్షన్ హాలులో మిల్లెట్ మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రధానంగా వ్యవసాయంలో రసాయనిక వాడకం పెరగడంతో పాటు, వాణిజ్య పంటలు సాగు పెరగాక ప్రజల ఆహారపు ఆలవాట్లలోనూ మార్పులొచ్చాయని చెప్పారు. ఈ మార్పులు అనారోగ్యం వైపు వెళుతున్నాయని, ఈ పరిస్థితి ఇప్పుడు అందరినీ కలవరపరుస్తోందని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకునే 'మన వ్యవసాయం, మన పంటలు, మన వంటలు, ఆరోగ్యం' వీటన్నింటి పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. ఇందులో చిరుధాన్యలే కాకుండా వాటితో తయారైన వస్తువులు, వంటలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా మేళాలో ప్రత్యేకంగా వీటిపై సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. మొదటి రోజు 22న ఈ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి వ్యవసాయ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి బుడిత రాజశేఖర్, జిల్లా కలెక్టరు వినోద్కుమార్లు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. అనంతరం జరిగే ప్రకృతి వ్యవసాయ సదస్సులో ప్రకృతి వ్యవసాయ ఉద్యమకారులు విజయరాం పాల్గొంటారని చెప్పారు. ఇక రెండవ రోజు అంటే 23వ తేదీన చిరుధాన్యలతో ఆరోగ్యం అన్న అంశంపై జరిగే సదస్సుకు స్వతంత్ర శాస్త్రవేత్త ఖాదర్వలి పాల్గొని ప్రసంగిస్తారన్నారు. మూడవ రోజు వాతావరణ మార్పులు సుస్థిర వ్యవసాయం అన్న అంశంపై జరిగే సదస్సుకు విశ్రాంత వైస్ ఛాన్సలరు బండి వెంకటేశ్వర్లు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదంచ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్స్ సంస్థ ప్రతినిధి భానజ, టింబక్టు ప్రతినిధి రమేష్కుమార్, పాస్ నుండి కిష్టప్ప, ఎఎఫ్ఎకాలజీ మురళీకృష్ణ, రమేష్ సుసర్ల, తిరుమల ఆర్గానిక్ నుండి తిరుపాల్ నాయక్,పాల్గొన్నారు.

## కాకినాడ లోని పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి ప్రానిక్ హెల్పింగ్ వైద్యురాలు ఎం వరలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ప్రజల ఆరోగ్య పరిరక్షణకు గాను పరిసరాలను పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలు ఎనలేనివని ప్రానిక్ హీలింగ్ వైద్యురాలు ఎం .వరలక్ష్మి పేర్కొన్నారు. స్థానిక బోట్ క్లబ్ ఉద్యానవనంలో పారిశుధ్య కార్మికులకు వరలక్ష్మి సౌజన్యంతో దుప్పట్లు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్కుకు ఆరోగ్య పరిరక్షణకు గాను వాకింగ్ కు వచ్చే వాకర్స సౌలభ్యం కోసం నిరంతరం పార్కును పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని వరలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ వాసుల ప్రాణాలు నిలబెట్టండి

## హాస్పటల్లను పూర్తి చేయాలి శాసనసభ్యులు బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

ఏజెన్సీ ప్రాంతపు ప్రజల ప్రాణాలను నిలబెట్టండి వారిపై గతిన హాస్పిటల్ నిర్మాణం చేపట్టాలని పోలవరం శాసనసభ్యులు బాలరాజు అసెంబ్లీలో డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాలలో పోలవరం నియోజకవర్గం లో వంద పడకల హాస్పిటల్స్ నిర్మాణం చేపట్టాలని మరియు మంచి డాక్టర్లను నియమించాలని గౌరవ స్పీకర్ వారి నుండి గవర్నమెంట్ ను కోరిన పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు డిమాండ్ చేశారు. అమరావతి అసెంబ్లీ సమావేశాలలో పోలవరం నియోజకవర్గం ఏజెన్సీ ప్రాంతాలలో సరైన వైద్య సదుపాయం లేక అనేక ఇక్కట్లు పడుతున్నారని, వారికి అందుబాటులలో గత ప్రభుత్వంలో అనగా కొయ్యలగూడెం మండలం, బుట్టాయిగూడెం మండలం, టీ నర్సాపురం మండలలో నిర్మాణం ప్రారంభించి బేస్మెంట్ వరకే అయిన పరిస్థితి, కొన్నిటికి అవి కూడా లేని పరిస్థితి. ఏదేమైనాప్పటికీ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలు నలిగిపోతున్నారు, ఆ ఇబ్బందిని గుర్తించి త్వరితగతిన వంద పడకల హాస్పిటల్స్ నిర్మాణం పున ప్రారంభించాలని, అలాగే సరైన వైద్యనిపులను నియమించాలని అసెంబ్లీలలో గళం విప్పిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

# అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలి

## శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి వారిని దర్శించుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామ మన్యం పరిధిలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ గుబ్బల మంగమ్మ తల్లి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన పోలవరం శాసనసభ్యులు. మరియు ఏలూరు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కరాటం సాయి , సీనియర్ నాయకులు కృష్ణ , ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ బుచ్చి రాజుగ , ఆలయ కమిటీ మరియు స్థానిక సర్పంచ్, మండల నాయకులు,కార్యకర్తలు భక్తులు భారీగా పాల్గొన్నానీ మొక్కులు చెల్లించారు.

# కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పరామర్శించిన చాట్రాతి

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మను భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రాతి ప్రసాద్ ఆదివారం భీమవరం లోని ఆయన స్వగృహంలో పరామర్శించారు. కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ ఇటీవల ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో స్వల్పంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబుతో కలసి చాట్రాతి కేంద్ర మంత్రి వర్మని పరామర్శించి ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంతపు ప్రజలకు అండదండలు అందించాలని, పార్టీని బలోపేతం చేయడం కోసం మీ వంతు సహకారం చేయాలని కోరారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని మండల విద్యాశాఖ అధికారి తెల్లం బాబురావు తెలిపారు. మండల విద్యా వనరుల కేంద్రంలో ఎం ఈ ఓ బాబురావు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాల(బూసరాజు పల్లి), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బుట్టాయగూడెం ) గిరిజన సంక్షేమ శాఖ బాలుర ఆశ్రమ పాఠశాల( కోట రామచంద్రపురం ) పరీక్షా కేంద్రాలుగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 705 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 651 మంది హాజరైనట్లు, 54 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. ఆయా పరీక్షా కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లను చేసినట్లు ఎంఈఓ బాబురావు వివరించారు.

# పెద్దవాగు ప్రాజెక్టు సమస్యను 15 రోజుల్లో పరిష్కరిస్తా!

## జాతీయ ఎస్టి ఎస్సీ కమిషన్ జటావత్ హుస్సేన్ నాయక్.

ప్రజాభూమి ,అశ్వరావుపేట



పెద్దబాబు ప్రాజెక్టు సమస్యను 15 రోజుల్లో పరిష్కారం తీసుక తీసుకువస్తానని జాతీయ ఎస్టిఎస్ సి కమిషన్ మెంబర్ జటావత్ హుస్సేన్ నాయక్ హామీ ఇచ్చారు. సోమవారం పెద్ద వాగు ప్రాజెక్టు స్పిల్ వే ఆవరణలో జరిగిన ప్రాజెక్టు "ఆయకట్టు రైతాంగం వేడుకోలు సభకు" ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మాజీ మంత్రి జలగం ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో, హుస్సేన్ నాయక్ ప్రసంగిస్తూ ప్రాజెక్టు తెలంగాణలో ఉన్నప్పటికీ ఆంధ్రాలోనే ఎక్కువ సాగుభూమి ఉన్నందున 85% ఆంధ్ర 15% తెలంగాణ నిధులు కేటాయించి ఉందని అధికారులు ద్వారా



తెలిసిందన్నారు. అయితే ఈ విషయంపై తాను ఇరువు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలను ఢిల్లీ పిలిపించుకొని కేంద్ర చీఫ్ చక్రయేటరీ తో చర్చలు జరిపి. ప్రాజెక్టు పునర్నిర్మానాన్ని చేపట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు ఆయికట్టు 16 వేల ఎకరాలు కాగా కేవలం 3000 ఎకరాలు మాత్రమే తెలంగాణ పరిధిలో ఉందని మిగిలిన 13వేల ఎకరాలు ఆంధ్ర పరిధిలో ఉన్నట్లు అధికారులు ద్వారా తెలుసుకున్నానని ఆయన తెలిపారు. ఆ దిశగానే అవసరమైతే ఇరువు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో చర్చలు జరిపి సాధ్యమైనంతవరకు వారి ద్వారానే సాధిస్తానని లేనియెడల . కేంద్ర పరిధిలోకి తీసుకొని కేంద్రం ద్వారా పూర్తిచేసే అందుకు సైతం తన వంతు కృషి చేయగలనని తెలిపారు. ఈ ప్రాజెక్టు అవసరము ఎంత ఉందో ఈ సభకు ఇచ్చిన రైతాంగాన్ని చూస్తే ఇట్టే అర్థమైందని. మీ ఆశలు అడియాశలు కాకుండా చూడటమే తమ కర్తవ్యం గా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ ఎస్సీలకు ఏ సమస్య వచ్చిన తాను అండగా ఉంటానని అవసరమైతే జిల్లా అధికారులను ఢిల్లీ పిలిపించుకొని మీ యొక్క సమస్యలను పరిష్కరించేందుకు తాను ఈ పదవిని చేపట్టడం జరిగిందని హుస్సేన్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ఇరిగేషన్ ఎస్సీ, డిఎఫ్ఓ అధికారులు, ఆంధ్రప్రదేశ్ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు ,ఆయకట్టు పరిధిలోని రైతాంగమంతా విరివిగా పాల్గొన్నారు.

# వేలేరుపాడు లో దొంగనోట్ల కలకలం

**- అక్కడక్కడ బయటపడుతున్న 500 రూపాయల దొంగ నోట్లు**

**- పలు రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు**

ప్రజాభూమి, వేలేరుపాడు



మారుమూల పోలవరం ముంపు లో గల వేలేరుపాడు మండలంలో దొంగనోట్ల కలకలం ప్రజలను ఒకంత భయాందోళనలకు గురిచేస్తుంది. ఇటీవల కొందరు చిల్లరి వ్యాపారుల వద్దకు వచ్చిన నోట్లు నకిలీ నోట్లుగా మద్యం షాపులోనూ బ్యాంకు లోను పట్టు పడటంతో ఈ విషయం వెలుగు చూసింది. ఎంతో కాలం నుంచి అప్పుడప్పుడు బ్యాంకుల్లో దొంగ నోట్లు కనిపిస్తున్నాయని బ్యాంకు సిబ్బంది సైతం పేర్కొనటం విశేషం! అంటే మారుమూల మండలం కావడంతో ఇక్కడ కొందరు దొంగ నోట్ల వ్యాపారులు కావాలని మార్పులు చేస్తు న్నారా? వారికి ఇక్కడ ఎవరైనా స్థానికులు సహకరిస్తు న్నారా? అనే అనుమానాలు అందరి నోట వ్యక్తమవు తున్నాయి. ముఖ్యంగా వ్యవసాయదారిత మండలం కావటం, వివిధ రకాల వ్యవసాయ ఉత్పత్తులు కొనేం దుకు ఇతర ప్రాంతాల నుంచి కుప్పలు తెప్పలుగా వస్తున్న వ్యాపారులు ఈ విధమైన మోసాలకు పాల్పడు తున్నారా అనే అనుమానాలు లేకపోలేదు. వ్యవసాయ కూలీలు పెద్ద మొత్తంలో ఉండటంతో ఇక్కడ ఏమి చేసిన చెల్లుతుందనే ఉద్దేశంతో, ఆ విధమైన వ్యాపారులు వారి కార్యకలాపాలను ఇక్కడ కొనసాగి స్తున్నారని పేర్కొంటున్నారు. ఈ నకిలీ నోట్ల వ్యవహారం జూదాల ద్వారానా ?వ్యాపారుల ద్వారాన! మరి ఎవరి ద్వారా అయినా? జరుగుతుందేమోనన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. ఈ విషయంపై పోలీస్ శాఖ దృష్టి సారిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎస్సై రామారావును వివరణ కోరగా తనదృష్టి కి ఈ రోజే వచ్చిందని, అన్ని కోణాల్లో విచారణ చేయనున్నట్లు తెలిపారు.

# నిర్వాసితుల సమస్యలు పోరాటం కోసం ప్రత్యేక కమిటీ :నిర్వాసితుల సమస్యలు వర్ణాతీతం

## నియోజకవర్గ కన్వీనర్ - బండి విజయ్

ప్రజా భూమి ప్రతినిధి, జీలుగుమిల్లి



నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసినట్లు పోలవరం నియోజవర్గ కోఆర్డినేటర్ బండి విజయ్ చెప్పారు. ఏపీసిసి అధ్యక్షు రాలు వైయస్ షర్మిల రెడ్డి యొక్క ఆదేశాలు మేరకు పోలవరం అధ్యయన కమిటీ కొద్ది రోజులుగా ముంపు గ్రామాలలో పర్యటించటం జరిగిందని అన్నారు. అక్కడి ప్రజలు పడుతున్నటువంటి ఇబ్బందులు చాలా బాధాకరం వర్ణనాతీతం అక్కడి ప్రజలను మన రాష్ట్ర భవిష్యత్తుకు త్యాగమూర్తులుగా భావించవచ్చు వారి భూములను వారి జీవన ఉపాధిని వారు ఉన్నటువంటి ఊరిని ఉన్న ఇంటిని వదులుకొని రావడం అనేది సామాన్యమైన విషయం కాదు అటువంటి త్యాగ మూర్తులను 2013లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆయన ఉదార స్వభావముతో మండ లాన్ని మొత్తం ఒకే యూనిట్ గా తీసుకునేలా కేంద్రం మెడలు వంచి జీవోని పాస్ చేయడం జరిగింది. అయితే తర్వాత వచ్చినటువంటి టిడిపి ప్రభుత్వం వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం కూటమి ప్రభుత్వాలు నిబంధనలను తుంగలో తొక్కుతూ నియంత పరిపాలనతో అడ్డదిడ్డమైనటువంటి సర్వేలను మొదలు పెట్టి 41,45 గా విభజనలు చేసి పోలవరం అనేది రాష్ట్రానికి వరమైతే మనకి శాపం అనుకునేలా అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. వీటి అన్నిటి మీద కాంగ్రెస్ పార్టీ ఎప్పట కప్పుడు కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను ఎండ గడుతూ ముంపు గ్రామాల సమస్యలను దేశ ప్రజలకు వెల్లడించటం జరుగుతుంది. దీనిని కప్పిపూచేందుకు కూటమి ప్రభుత్వం నామకర్థపు గ్రామసభలను ఏర్పాటు చేసి కొన్ని గ్రామాలను 41 లో చేర్చుతాం అంటూ పత్రిక ప్రకటనలు చేసుకుంటున్నారు. అయితే ఏ సర్వే ఆధారం గా ఈ గ్రామాలను 41 లోకి తీసుకుంటున్నారు, మిగి లిన గ్రామాలను కూడా ఎప్పుడు తీసుకుంటారు అనేది వారికి ఇవ్వవలసినటువంటి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని ఏ డేట్ కి ఇస్తారనేది ముంపుగ్రామ ప్రజలకు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వవలసి ఉంది.

ముంపు గ్రామ ప్రజలకు పూర్తి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ పోలవరం అధ్యయన కమిటీ పోరాటం చేస్తుందని కూటమి ప్రభుత్వాన్ని హెచ్చరిస్తు న్నారు. త్వరలోనే రాష్ట్రంలో ఏఐసీసీ అధ్యక్షురాలు పర్యటన ఉంటుందని అన్నారు.

# కూటమి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ప్రజా చైతన్య యాత్రను ప్రారంభించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి..

ప్రజాభూమి,బుట్టాయగూడెం.





కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన సూపర్ 6పథకాలను అమలు చేయడంలో విఫలం అయ్యిందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి విమర్శించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుట్టాయ గూడెం, పోలవరం మండల కమిటీలు చేపట్టిన ప్రజా చైతన్య యాత్రలను సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద జెండా ఊపి నాగమణి ప్రారంభించారు. ఈ యాత్రలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో టీడీపీ జనసేన బీజేపీ కూటమిగా ఏర్పడి అమలు కాని (చేయలేని)హామీలు ఇచ్చారని ఎద్దేవా చేశారు. జిఒ నెం 3 కి చట్ట భద్రత కల్పించాలని, ఏజన్సీ ప్రత్యేక డిఎస్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికల హామీలను గాలికి వదిలి,విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై భారాలు మోపడం దారుణమన్నారు. ఎన్నికల ముందు నాణ్యమైన కరెంట్ ఇస్తామని చార్జీలు పెంచమని, స్మార్ట్ మీటర్లు బింగించబోమని చెప్పి ఎన్నికల తరువాత ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. కేంద్రప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను అమలు చేయడంలో బీజేపీ రాష్ట్రానికి ద్రోహం చేసిందని గుర్తు చేశారు. అనంతరం మండలం లోని యర్రాయ గూడెం గ్రామంలో జరిగిన సభలో బుట్టాయగూడెం, పోలవరం మండల కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, కారం భాస్కర్ లు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల సాగులో ఉన్న ఎల్టీఆర్ 1/70 చట్ట భూములకు పట్టాలివ్వాలని, అటవీ హక్కుల చట్టం 2006 అమలు, గిరిజన సాగు పోడుభూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. 2013 భూసేకరణ చట్టప్రకారం పోలవరం నిర్వాసితులందరికి న్యాయమైన పరిహారం, పునరావాసం కల్పించాలని అన్నారు. పునరావాస కాలనీలలో మౌలిక వసుతులు పూర్తి స్థాయిలో కల్పించి, నిర్వాసితులకు న్యాయం చేయాలన్నారు. బుట్టాయిగూడెం మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, పోలవరం 30 పడకల హాస్పటల్ ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలలకు నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని, మెనూ చార్జీలు పెంచాలని విద్యాసంస్థల్లో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని అన్నారు. రెడ్డి గణపవరం పట్టెన్నపాలెం వంతెనలు త్వరిత గతిన పూర్తి చేయాలని కోరారు. బుట్టాయిగూడెంలో ఆగిపోయిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనాన్ని వెంటనే పూర్తిచేయాలని అన్నారు. ఏజన్సీ ప్రాంత మారుమూల గ్రామాలకు రోడ్డు వేసి బస్సు సౌకర్యం కల్పించాలని, బుట్టాయగూడెంలో ఇళ్ళ స్థలా లలో ఇల్లు వేసిన గిరిజనులకు ఆ భూములపై హక్కులు కల్పించాలని, ప్రభుత్వ కాలనీలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నికలలో ప్రత్యేక మన్యం జిల్లా హామీని అమలు చేయాలన్నారు. ఈ యాత్ర కె ఆర్పురం, కామయ్య కుంట, రవ్వారిగూడెం, పులిరాముడుగూడెం పంచాయతీ గ్రామాలలో పర్యటిం చింది. ఈయాత్రలో సిపిఎం మండల నాయకులు పోలోజు నాగేశ్వరావు, చుంద్రు బుల్లెమ్మ, కె భీమరాజు, పి శేఖర్,ఎస్ సాయి కృష్ణ,ఎస్ శ్రీను,కె సత్యనారాయణ, అనూష, గంగరాజు, తదితరులు పాల్గొన్నారు..

# కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి వేడుకలు: 178 యువకులకు ఉచిత వస్త్రాలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనకు కుటుంబ సభ్యులు కొల్లూరి అబిమానులు జీలుగుమిల్లి టీ నర్సాపురం జంగారెడ్డిగూడెం మండలాలకు చెందిన యువకులు ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సోమవారం కొల్లూరి దుర్గ ప్రసాద్ మూడో వర్ధంతిని పురస్కరించుకొని జీలుగుమిల్లి మండలం లక్ష్మీపురం కొల్లూరు గెస్ట్ హౌస్ నందు వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రామ ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి మాట్లాడుతూ మరణం అనేది మనిషికి ఏదో ఒక రోజు ఉంటుంది అని ఆ మరణం మంచి మనుషులకు ఒక రోజు ముందుగా వస్తుందని ప్రసాద్ మరణం కుటుంబానికి తీరని లోటని తండ్రి కొల్లూరి రాంబాబు తన జీవితంలో అనేకమందికి సహాయం చేయడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసి, అనే భేదం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేయడం కుటుంబ ఆర్థిక పరిస్థితులను గమనించి ఆర్థికంగా ఆదుకోవడం ఇవే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేసి ప్రజలకు అభిమానులకు పిలిస్తే పలికే వ్యక్తిగా ముందుకు నడవడం నడిపించడం కొల్లూరి రాంబాబు కున్న మంచి లక్షణం అని ఈరోజు తన కుమారుడు వర్ధంతి వేడుకలలో ఈ మూడు మండలాలలో ఉన్న యువకులకు వస్త్ర దానం చేయడం చాలా గొప్ప కార్యక్రమమని ప్రసాద్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. అనంతరం కొల్లూరి రాంబాబు కుటుంబ సభ్యులు సహచర నాయకుల సమక్షంలో వారి చేతుల మీదుగా టీ నర్సాపురం, జీలుగుమిల్లి జంగారెడ్డిగూడెం, మండలాలకు చెందిన పెండ్లి కానీ 150 మంది యువకులకు వస్త్ర దానం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల చౌదర్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, దుర్గా రెడ్డి, కుమ్మరపల్లి ప్రకాశం, పిల్ల గొల్ల శ్రీను, డాక్టర్ చక్రవర్తి, నవాబ్ ఖాన్, గుర్రాల సురేష్, కొండపల్లి రామారావు, కొండపల్లి రమేష్, పోలవరం వైసీపీ నాయకులు నాగరాజు కొల్లూరు కుటుంబ సభ్యులు అభిమానులు యువకులు తదితరులు పాల్గొని కొల్లూరు ప్రసాద్ కు ఘనంగా నివాళులర్పించారు.

# భూదేవిపేటలో ఘనంగా అమ్మవారి దశమ వార్షికోత్సవం

ప్రజాభూమి, వేలేరుపాడు



మండలంలోని భూదేవి పేట గ్రామంలో కొలువుతీరిన చాముండేశ్వరి అమ్మవారి దశమ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచామృతాలతో అభిషేకములు, సహస్రనామ కుంకుమార్చనలు, గణపతి హెూమం, దుర్గా హెూమం, లక్ష్మీ హెూమం అనంతరం పూర్ణాహుతి, కలశానికి కుంభాభిషేకం ముందుగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలన్నీ ప్రధాన అర్చకులు నందీశ్వర్ శర్మ అర్చకత్వంలో నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు భూమా శ్రీధర్ దుర్గా దంపతులు పాల్గొన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాల్లో మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు విరివిగా పాల్గొన్నారు.

# గిరిజనుని గాయపరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలి.

## మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం



అటవీ శాఖ అధికారుల చేతిలో గాయపడిన గిరిజనుని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని, గిరిజనుని గాయపరిచిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పోలవరం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు డిమాండ్ చేశారు. బుట్టాయగూడెం మండలం గుళ్లపూడికి మడకం యాకోబుని పారెస్ట్ అధికారి (సబ్ డి ఎఫ్ ఓ)ఇటువల కొట్టి తీవ్రంగా గాయపరిచిన నేపథ్యంలో సోమవారం జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మడకం యాకోబుని పరామర్శించిన బాలరాజు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా పోలవరం మాజీ శాసన సభ్యుడు తెల్లం బాలరాజు మాట్లాడుతూ గాయపర్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, వెంటనే సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బుట్టాయగూడెం వైస్ ఎంపీపీ గుగ్గులోతు మోహన్రావు, స్టేట్ కార్యదర్శి సోదేం సుధాకర్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## అంధ విద్యార్థినికి బాసటగా నిలిచిన టీచర్

### దాడి కొండబాబు మాస్టర్ పై పప్రశంసల వెల్లువ



ప్రజా భూమి కోటనందూరు

ఒక అంధ విద్యార్థిని చదువు పూర్తయ్యి ఉద్యోగం సాధించే వరకు ఆర్థిక సహాయం అందించడానికి ముందుకు వచ్చాడు. వివరాల్లోకి వెళితే... కోటనందూరు మండలం బిళ్ళనందూరు గ్రామంలో గల, ఎం.పి.యు.పి ప్రభుత్వ పాఠశాలలో కె. వెంకట కుసుమ దేవి 8వ తరగతి చదువుతుంది. బంగారయ్యపేట గ్రామానికి చెందిన ఆ విద్యార్థిని అంధురాలు కోటనందూరు ప్రాథమిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న దాడి కొండబాబు డిప్యుటేషన్ పై ఆపాఠశాలకు వెళ్ళారు. అక్కడ అంధ విద్యార్థిని గుర్తించి ఆమెను. ఉన్నత చదువులు చదివించి ఉద్యోగం సాధించేవరకు ఆర్థిక సహాయం చేసి అండగా నిలుస్తానని తెలిపాడు. అందులో భాగంగా బ్రెయిలీ లిపి నేర్చుకువడానికి కావలసిన బ్రెయిలీ సెట్, వైలస్, మెటరీయల్ అందించారు కోటనందురు భరోసా కేంద్రం సిబ్బంది నారాయణ నారాయణరావు మరికొంతమంది బ్రెయిలీ లిపి నిపుణుల సహాకారంలో కొండబాబు మాష్టారు తన బాధ్యతలను నిర్వర్తిస్తూ అధనంగా ఆ అంధ విద్యానికి అవసరమైన ముఖ్య అంశాలను బ్రెయిలీ లిపిలో బోధిస్తున్నారు. ఆ విద్యార్థి విద్యాభివృద్ధికి భరోసాగా నిలిచిన కొండబాబు మాష్టారును స్థానిక ఎం.ఈవో శ్రీనివాసరావు,స్థానికులు అభినందించారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో నాతి బుజ్జి



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలంలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాలను మండల అభివృద్ధి అధికారిని నాటి బుజ్జి ఎంఈఓ నాయక్ లు పరిశీలించారు. పదవ తరగతి పరీక్షలు మొదటి రోజు మొత్తం 495 మంది విద్యార్థులు గాను 488 మంది విద్యార్థులు హాజరైనారు అని తెలిపారు. 07 విద్యార్థులు హాజరు కాలేదు, మొదటిరోజు పరీక్షలు మండలంలోని మూడు కేంద్రాలలో ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగింది. గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని మండల అభివృద్ధి అధికారి నాతి బుజ్జి ,మండల విద్యాశాఖ అధికారి శ్రీ కె హెచ్ నాయక్ సందర్శించారు సందర్శన లో భాగంగా పరీక్ష నిర్వాహకులు, వైద్య సిబ్బంది పోలీసు శాఖ వారితో పరీక్షల నిర్వహణ సౌకర్యాల గురించి చర్చించారు .విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచనలు ఇచ్చి ఉన్నారు.

## ప్రశాంతంగా పదవ తరగతి పరీక్షలు



ప్రజాభూమి అమలాపురం,

పదవ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. అమలాపురం లో సోమ వారం నుండి ప్రారంభించిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలును పరిశీలిం చారు.కొంకాపల్లి మున్సిపల్ హైస్కూల్ లో పరీక్షల నిర్వహణను పరిశీలిం చారు. పరీక్షా కేంద్రంలోని తరగతి గదుల్లోకి వెళ్లి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు పరీక్షలు రాసేటప్పుడు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. కామనగరువు జిల్లా పరిషత్ హైస్కూలులో ప్రారంభించిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిశాంతి పరిశీలిం చారు. జరుగుతున్న పరీక్షల నిర్వహణపై సంతృప్తి వ్యక్తంచేసారు. గొల్లవిల్లి భీమనపల్లి ఎన్ కొత్త పల్లిచల్లపల్లి కేంద్రాలలో పదవ తరగతి మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. విద్యార్థులకు అన్ని వసతులను కల్పించారు.

## తుని మున్సిపాల్టీకి నిధుల సెలయేరు

### ఎమ్మెల్యే యనమల దివ్య కృషి ఫలితంగా మరో మూడు కోట్లు



ప్రజాభూమి తుని

తుని పట్టణాభివృద్ధికి మరో మూడు కోట్లు విడుదల అయ్యాయని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె చెప్పారు. ఇప్పటికేకుడా ఇతర నిధులతో తుని పట్టణంలో అభివృద్ధి పనులు చేపట్టామని మరో దఫా ప్రభుత్వం పట్టణాభివృద్ధికి మరో మూడు కోట్లు విడుదల చేసిందన్నారు. ప్రజా అవసరాలకు అనుగుణంగా ఈ నిధులను కేటాయిస్తున్నారని ఆమె చెప్పారు.

## అన్నా క్యాంటీన్ లో పేదలకు అన్నదానం

### ఈ వారం అన్న క్యాంటీన్ దాత పంతంకృష్ణారావు కుమారులు పంతం సత్యనారాయణ, పంతం రాజా

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక కాకినాడ రోడ్డులో గల ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత మూడు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ కు జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామానికి చెందిన స్వర్గీయ పంతం కృష్ణారావు గారి కుమారులు పంతం సత్యనారాయణ, పంతం రాజా ఆర్థిక సహాయంతో నిర్వహించిన ఈ అన్నా క్యాంటీన్ ను మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై అన్నా క్యాంటీన్ ప్రారంభించి పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా కొత్త కొండబాబు మాట్లాడుతూ పేదవాడి ఆకలి తీర్చాలని తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ స్ఫూర్తితో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జ్యోతుల నవీన్ జగ్గంపేటలో గత మూడు సంవత్సరాలుగా దాతల సహకారంతో అన్న క్యాంటీన్ నిర్వహిస్తున్నామని ఈరోజు పంతం సత్యనారాయణ ఆర్థిక సాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించామని ప్రభుత్వం జగ్గంపేటలో అన్నా క్యాంటీన్ ఏర్పాటు చేసే వరకు దాతల సహకారంతో కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, కన్నబాబు, అడపా భరత్ బాబు, దొడ్డిపట్ల బుజ్జి, దేవరపల్లి మూర్తి, దాసరి సీతారామకృష్ణ, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, ఎస్ వి ప్రసాద్, పాలాడి శ్రీను, కోడూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సాహంగా ప్రారంభమైన ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ - 2025

ప్రజాభూమి గండేపల్లి.






ఆదిత్య విశ్వవిద్యాలయం లో ఆదిత్య ప్రో కార్టింగ్ ఎండురన్స్ "ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5" పోటీలు ఉత్సాహంగా ప్రారంభమైనాయి అని ఆదిత్య విశ్వ విద్యాలయం డిప్యూటీ ప్రో -ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి తెలియజేశారు . మన రాష్ట్రం గల ఇంజ నీరింగ్ కళాశాలల నుండి మరియు తమిళనాడు రాష్ట్రం నుంచి ఈ ఛాంపియన్ షిప్ పోటీల్లో 13 టీమ్ లు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పోటీలలో పాల్గొన్న టీమ్ లకు శుభాకాంక్షలు తెలిపారు. వైస్ ఛాన్సలర్ డా. ఎం.బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులకు టీమ్ స్పిరిట్ లభిస్తుందని ఒకరి అభిప్రాయాలను ఒకరు గౌరవించడం నేర్చుకోవడం జరుగుతుందని పోటీలు అనగా ఏవరో ఒకరు విజేతగా నిలుస్తారు అయితే పోటీలో పాల్గోవడమే గొప్ప అవకాశం అని ఇటువంటి చక్కటి పోటీలను ఎంతో వ్యయప్రయాసలకు ఓర్చి నిర్వహిస్తున్న ఆదిత్య యాజమాన్యానికి,మెకానికల్ విభాగం వారికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మెకానికల్ విభాగం అధిపతి డా. భీమేష్ రెడ్డి మాట్లాడుతూ ఇది ఆదిత్య నిర్వహిస్తున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ సీజన్ 5 అని ఈ పోటీలలో పాల్గొన్న కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీలలో బ్రేక్ టెస్ట్, ఇంజన్ టెస్ట్, డిజైన్ స్పీడ్ టెస్ట్ తదితర విభాగాలలో నిష్ఠా తులైన న్యాయనిర్ణేతలు పరీక్షించి విజేతలను నిర్ణయిస్తారని విజేతలకు 4 లక్షల నగదు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులకు వసతి,భోజన సదుపాయాలు సమకూర్చడం జరిగింది అని ఎటువంటి అసౌకర్యం జరగకుండా పూర్తి పారదర్శకంగా పోటీలు నిర్వహించే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు డా. సతీష్ రెడ్డి తెలిపారు. బెలూన్లు ఎగరవేసి పోటీలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ యం.శ్రీనివాస రెడ్డి,వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎం బి.శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ యస్ .రమాశ్రీ, రిజిస్టర్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్ లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ,ఎస్ డి వి వి .యస్ .భీమేశ్వర రెడ్డి ,కోఆర్డినేటర్స్ .కే .నాగ సురేష్, అడ్డూరి సీతారామమూర్తి , యం .శంకర్ సాయి రామ్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా పదో తరగతి పరీక్షలు..పరీక్ష కేంద్రాలను ఆకాస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

ప్రజాభూమి ప్రతినిధి కాకినాడ



జిల్లాలో అన్ని పరీక్ష కేంద్రాల్లోనూ పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కాకినాడ పట్టణంలోని పదోతరగతి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కాకినాడ సాలిపేట వద్ద ఉన్న పైడా సత్యరాజు మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, గాంధీనగర్ లోని మహాత్మా గాంధీ మున్సిపల్ హై స్కూల్ లో జరుగుతున్న పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లతో మాట్లాడి విద్యార్థుల హాజరు వివరాలు ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా నేటి నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు 28,963 మంది విద్యార్థులకోసం 142 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. తొలిరోజు తెలుగు పేపర్ పరీక్ష అన్ని పరీక్షా కేంద్రాల్లోనూ ప్రశాంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరు నిర్దేశించిన సమయం కంటే ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిబంధనల ప్రకారం విద్యార్థులు తమ వెంట మొబైల్ ఫోన్లు, ఎటువంటి పేపర్లు తీసుకువెళ్లడానికి వీలు లేదన్నారు. ఎండ వేడి ఎక్కువగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు ఎక్కువగా మంచినీరు తీసుకోవాలన్నారు. తగు ఆహార జాగ్రత్తలు పాటిస్తూ మంచిగా అన్ని పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు.

## పాత కొట్టాంలో ప్రభుత్వ జూనియర్ కాలేజ్

### మంత్రి లోకేష్ ను కోరిన యనమల దివ్య



ప్రజా భూమి తుని

కోటనందూరు మండలం పాత కొట్టాం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ ను కోరారు. ఇవాళ అసెంబ్లీలో మంత్రి లోకేష్ కు ప్రతిపాదిత లేఖను అందజేసిన యనమల దివ్య పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపానలకు కార్యరూపం ఇవ్వాలని ఆమె కోరారు. వ్యవసాయ ఆధారిత గ్రామాలయిన పాత కొట్టాం, కొత్త కొట్టాం, లక్ష్మీదేవి పేట,అల్లిపూడి, కేఈ చిన్నయ్య పాలెం పూర్తిగా వెనుకబడిన ప్రాంతమని, ఈగ్రామాలతో పాటు అనకాపల్లి జిల్లా నాతవరం మండలానికి చెందిన మరో అయిదారు గ్రామాల విద్యార్థుల కోసం పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటు చేయవల్సిన అవసరాన్ని యనమల దివ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. ఇదేప్రతిపాదన 2016లోనె ప్రభుత్వం ముందు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చలేదన్నారు. ప్రతి ఏడాది 700 నుంచి 800 మంది విద్యార్థినీవిద్యార్థులు టెన్త్ ఉత్తీర్ణత సాధిస్తుంటారని అయితే ఆర్థిక స్థోమత లేని గ్రామీణ విద్యార్థులు డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్న విషయాన్ని యనమల దివ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. అందుచేత పాత కొట్టాం లో జూనియర్ కాలేజ్ ఏర్పాటుకు సంబందించిన ఎస్టిమేట్స్,ప్రతిపాదనలతో కూడిన లేఖను మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కు అందజేసారు. జూనియర్‌కాలేజ్ ప్రతిపాదనలపై మంత్రి లోకేష్ సానుకూలత వ్యక్తం చేశారని ఎమ్మెల్యే తెలిపారు

## భవిత చిన్నారులకు ఆటవస్తువులు పంపిణీ చేసిన సిటీ కేబుల్ ఎండీ త్రిమూర్తి స్వామి

ప్రజా భూమి తుని



తుని సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి ఆశయ స్ఫూర్తితో ప్రజాహిత కార్యక్రమాల్లో ముందు వరసలో నిలుస్తున్న శంకర్ ఫౌండేషన్,సహస్ర అర్థోపెడిక్, ట్రామా శ్రీ ప్రసూతి నిలయం సేవాకార్యక్రమాలు ప్రశంసలందుకుంటున్నాయి. ఇవాళ సిటీ కేబుల్ ఆఫీస్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిటీ కేబుల్ ఎండీ చోడిశెట్టి త్రిమూర్తి స్వామి భవిత విద్యార్థులకు ఆటవస్తువులు, తినుబండారాలు అందజేసారు. తొండంగి భవిత కేంద్రం చిన్నారులకు శంకర్ ఫౌండేషన్,సహస్ర అర్థోపెడిక్ ట్రామా శ్రీ ప్రసూతి నిలయం సౌజన్యంతో ఆటవస్తువులు, తినుబండారాలు సమకూర్చారు. ఈసందర్భంగా త్రిమూర్తి స్వామి మాట్లాడుతూ దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భవిత కేంద్రాల చిన్నారులకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో టీచర్లు జగన్నాథం, నాగేశ్వర రావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు

## సీతానగరంలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో దేవి ఫిషరీష్ సహకారంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించారు. అనంతరం గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు ఆత్మకూరి వెంకటకృష్ణ కృష్ణవేణి దంపతులు 46వ వివాహ వార్షికోత్సవంలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ సీతానగరం గ్రామంలో ప్రజల దాహార్తి తీర్చడానికి దేవి ఫిషరీష్ యాజమాన్యం, మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ఈ సందర్భంగా యజమాని వీర్రాజు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని వారు మున్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో దేవి ఫిషరీష్ ఆకాష్, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, అడపా భరత్, కన్నబాబు, దేవరపల్లి మూర్తి, జగ్గంపేట పంచాయతీ కార్యదర్శి శివ, బొద్దిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, కోడూరి సత్యనారాయణ, ముత్యాల సత్యనారాయణ, కాకర్ల కృష్ణాజి, తాతినేని నాగేశ్వరరావు, ఈర్పిన శ్రీను, గూడపాటి సత్యనారాయణ, కుడప మురళీకృష్ణ సీతానగరం గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి సంవత్సరం బాటసారులకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం వేసవికాలంలో ప్రతిరోజు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతిరోజు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈరోజు కొత్త కృష్ణ చైతన్య సౌమ్య దంపతుల పెళ్లిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీకి ఆర్థిక సహాయం అందించారని ఎవరైనా జరుపుకుంటే ఆరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించాలనుకునేవారు వాసవి క్లబ్ వారిని సంప్రదించి ప్రజల దాహార్తిని తీర్చాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగార్రాజు, కంచర్ల సత్యనారాయణ, బోండా వీరసత్య, దారా శ్రీనివాస్, వి నాగసత్య, ముమ్మిడివరపు సురేష్, పొట్టి హుబు వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ, లావణ్య, ఉద్ధగిరి కామేష్, నెట్టల శ్రీనివాస్, నాగలక్ష్మి, మతంశెట్టి కిషోర్, బద్ది సురేష్, వాసవి , వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో చనిపోయిన లారీ డ్రైవర్ ఆవిరిపల్లి శ్రీను కుటుంబానికి కాంపెన్సేషన్ 6 లక్షల రూపాయలు

### - జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా అందజేత

ప్రజా భూమి జగ్గంపేట

స్థానిక రావులమ్మ నగర్ లో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జగ్గంపేట లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత కొంతకాలం క్రితం గండేపల్లి వెంకటేశ్వర రైస్ మిల్ లో ప్రమాదవశాస్తూ చనిపోయిన అవిరిపల్లి శ్రీను భార్య వరలక్ష్మి కి రైస్ మిల్ వారు అందించిన కాంపెన్సేషన్ ఆరు లక్షల రూపాయలు లక్ష రూపాయలు నగదు 5 లక్షల రూపాయలు చెక్కులను కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జగ్గంపేట లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు మారిశెట్టి రాధా, దేవరపల్లి మూర్తి, రాయి సాయి సిగిరెడ్డి రాంబాబు, వర్మ, పూసల శ్రీను, పుర్రె శ్రీను, సుంకర శ్రీను, రాయి కళ్యాణ్ చక్రవర్తి, జగ్గంపేట లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## నాటు సారా సంపూర్ణ నిర్మూలన ధ్యేయం నవోదయం
### కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం,



నాటు సారా నిర్మూలనే లక్ష్యంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం లో ప్రొహిబిషన్ %ఢ% ఎక్సైజ్ శాఖ ముద్రించిన నవోదయం 2.0 గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటు సారా తాగడం మూలంగా ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని.. దీనివల్ల కుటుంబాలు చిన్నాభిన్నమై సామాజికంగా ఆర్థికంగా వీధిన పడుతున్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నాటు సంపూర్ణ నిర్మూలన ధ్యేయంగా నవోదయం 2.0 కార్యక్రమాన్ని ప్రారంభించింది అన్నారు. నవోదయం 2.0 కార్యక్రమాల ద్వారా నాటు సారా దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, నాటు సారా అమ్మకమే వృత్తిగా జీవించే వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యమన్నారు. జిల్లాలో ఎవరైనా నాటు సారా తయారుచేసినా, రవాణా చేసినా, నిల్వచేసినా, అమ్మకాలు జరిపినా చట్టరీత్యా నేరమని ప్రొహిబిషన్ చట్టం ప్రకారం 8 సంవత్సరాల జైలు శిక్ష, ఐదు లక్షల రూపాయల వరకు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాను నాటు సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దే విధంగా అధికారులందరూ కృషి చేయాలని ఆయన సూచించారు.జిల్లాలో ఎవరైనా నాటు సారా విక్రయిస్తున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 కి సమాచారం అందివ్వాలని జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఈ కె యస్ కె డి వి ప్రసాద్ తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, జిల్లా అటవీ అధికారి ఎంవి ప్రసాద్ రావు, ఏ ఈ ఎస్ జి అమరబాబు, అమలాపురం, రాజోలు, రామచంద్రపురం, కొత్తపేట ఎక్సైజ్ సీఐలు వి సత్యనారాయణ, కే వీరబాబు ,పి శ్రీనివాసులు ,కే కాత్యాయని ఎల్ చిరంజీవి, రెవెన్యూ పోలీస్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన పంటకాలువలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం నుండి చల్లపల్లి వెళ్లే ప్రధాన పంటకాలువలో సరిపల్లి వద్ద గుర్తు తెలియని మృత దేహాన్ని కనుగొన్నారు. గుర్తు తెలియనిపురషుని మృతదేహం వయసు సుమారు 50 నుండి 55 సంవత్సరంలు ఉండ వచ్చని బావిస్తున్నారు సరిపల్లి విఆర్ ఓఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉప్పలగుప్తం పోలీసులు కేసు నమోద చేసి ధర్యాప్తు ప్రారంభిం చారు. మృతునికి సంబందించి వివరాలు తెలిసిన వారు ఉప్పలగుప్తం పోలీసులను సంప్ర దించవలసిందిగా ఎస్ఐ రాజేష్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి బిసివైపార్టీ ఇంచార్జి 10వేలు ఆర్థిక సహాయం
### - కుటుంబానికి అండగా ఉంటాం ఇన్చార్జి బర్ల శ్రీ నివాస్.

ప్రజాభూమి,రామచంద్రపురం.



ఇటివల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వంటిపాటి వీరేంద్ర కుటుంబానికి రామచంద్రపురం బిసివై పార్టీ ఇన్చార్జి బర్ల శ్రీ నివాస్ యాదవ్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈమేరకు ఆయన ఆదివారం మాట్లాడుతూ ఐ.పోలవరం మండలం కొమరగిరి వద్ద జాతీయ రహదారిపై ముమ్మిడివరం మట్టాడిపాలెం యాదవ్ కులానికి చెందిన వంటపాటి వీరేంద్ర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో విషయంతెలిసిన తాను తమపార్టీ శ్రేణులతో కలిసి పరిస్థితిని తెలుసుకోవడం జరిగిందన్నారు.అలాగే మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా ఐ.పోలవరం పోలిస్టేషన్ లో ఇరువర్గాలతో సంప్రదించి చూడటం జరిగిందని తెలిపారు.ఈసందర్భంగా ఇన్చార్జి శ్రీనివాస్ కు ఆగ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేసారు.

## తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు
### డాక్టర్ చప్పిడి. వెంకటేశ్వరరావు

ప్రజాభూమి, రామచంద్రపురం.



తెలుగు ప్రజల గుండెచప్పుడు అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు అని ప్రతి తెలుగువారి గుండెల్లో ఆయన ఎల్లప్పుడూ ఉంటారని పాయ కరావుపేట నియోజకవర్గ అబ్జర్వర్ రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక సిపిఎం సెంటర్లో గల పొట్టి శ్రీరాములు గారి కౌన్సిల్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. . బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ చప్పిడితోపాటు డైరెక్టర్ పెంకె వెంకటేష్ పెంకె జగదీష్ మరియు పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయ కృష్ణ తో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భాషా ప్రయోగ రాష్ట్రాల ఏర్పాటుకు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణకు 58రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన మహనీయుడు మన పొట్టి శ్రీరాములు అని ఆయన స్థానం తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పుడూ ఉంటుందని డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు తెలిపారు ఆయన చరిత్రను పిల్లలు ప్రతి ఒక్కరు చదివి తెలుసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు .కార్యక్రమంలో మాధవపట్నం ఉపసర్పంచ్ పిల్లి శ్రీనివాస్ బీసీ వెల్ఫేర్ ఆఫీసు నుండి ప్రసాద్ మరియు నోడల్ ఆఫీసర్ లల్లి తదితరులు పాల్గొన్నారు.

## సురేష్ అకాల మృతి పట్ల మంత్రి సుభాష్ దిగ్భ్రాంతి

ప్రజాభూమి,రామచంద్రపురం



రామచంద్రపురం మండలం నెలపర్తిపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,యూనిట్ ఇంచార్జ్ వల్లూరి సురేష్ అకాల మరణ పట్ల రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాలు దృష్ట్యా అమరావతిలో ఉన్న మంత్రి సుభాష్ వల్లూరి సురేష్ మరణ వార్త విని చలించి పోయారు. అందరిని కలుపుకుని వెళ్లే మనస్తత్వంతో పాటు, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమించిన సురేష్ సేవలు, చేసిన కృషి ఎప్పటికి మరచిపోలేమన్నారు. నిబద్ధత, గొప్ప వ్యక్తిత్వం కలిగిన నాయకుడ్ని కోల్పోవడం బాధాకరమని, వారి కుటుంబ సభ్యులకు మంత్రి సుభాష్ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వమ ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నట్టు తెలిపారు. అలాగే ఈసందర్భంగా ఆయన సత్యం , రామచంద్రపురం నియోజవర్గంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు అకాల మరణం పొందన సురేష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## ప్రజా సమస్యల ఫిర్యాదులు పై స్పందన కలిగి వుండాలి: కలెక్టర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం,



గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే ప్రజా సమస్యల ఫిర్యాదు ల పై స్పందించి నాణ్యతతో రీ ఓపెన్ కు ఆస్కారంవ లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ టీ నిషాంతి, డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి, పిడి డిఆర్డిఏ డాక్టర్ శివ శంకర్ ప్రసాద్, పిడి డ్వామా మధుసూదన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి అర్జీదారులు పాల్గొన్నారు. సుమారుగా 270 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి ధరఖాస్తులను ఓపెన్ చేసి చూడాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకోవడం, క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గురించి మాట్లాడడం, సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణా లను అర్జీదారులకు వివరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలాన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిట్ టీములు అర్జీదారులకు ఫోన్ చేసి అర్జీల పరిష్కారం పై సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసు కుంటున్నారని.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. .ఈనెల 24,25 న అమరావతిలో కలెక్టర్స్ కాన్ఫరెన్స్ నిర్వహించనున్న నేపథ్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి శాఖల వారీగా సంబంధిత శాఖలలో ఉన్న సమస్యలను నివేదిక రూపంలో కలెక్టర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు.ఈ నెల 18 నుంచి 20 వరకు శాఖల వారీగా జిల్లా స్థాయిలో సమీక్షించి జిల్లాలోని ప్రధాన సమస్యలను కలెక్టర్స్ కాన్ఫరెన్స్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించే దిశగా చర్యలు చేపడతామని కలెక్టర్ స్పష్టం చేశరు.

**కలెక్టర్ కార్యాలయం వద్దచలి వేంద్రం ప్రారంభంచిన కలెక్టర్**

అమలాపురం రూరల్ మండలం చింతాడ గరువు ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ, మోటూరి వెంకటేశ్వరరావు దంపతులు ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి కలెక్టర్ ప్రారంభించారు. గ్రీవెన్స్ కార్యక్రమం లో వినతులు సమర్పించడానికి వచ్చిన అర్జీదారులకు కలెక్టర్ మజ్జిగను అందించారు. గత 3 సంవత్సరాలుగా వేసవిలో కలెక్టరేట్లో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఆ దంపతులను కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిహెచ్ఎస్ కార్తీక్, సిపిఓ వెంకటేశ్వర్లు, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ సిహెచ్ ఎన్ వి కృష్ణారెడ్డి, డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్, ఎస్ ఈ పిఆర్ రామకృష్ణారెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి తోటలలో అంతరపంటగా కోకో పంట ఉద్యాన అధికారి బి వి రమణ

ప్రజాభూమి అమలాపురం,



డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొబ్బరి తోటలలో అంతర పంట లు ప్రోత్సహించాలన్న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కోకో గింజలకు మంచి గి ట్టుబాటు ధరలు పొందా లంటే ఉత్పత్తుల నాణ్య తను పెంచాలని అందుకు యాజమాన్య పద్ధతులు పాటించాలని జిల్లా ఉ ద్యాన అధికారి బి వి రమణ సోమవారం ఒక ప్రకటన ద్వారా కోకో రైతులకు పిలుపునిచ్చా రు.కోకో ఏడాది పొడవు నా కాపు ఉన్నప్పటికీ మార్చి నుంచి మే నెలాఖ రు వరకు మూడు నెలల పాటు మంచి దిగుబడిని ఇస్తుందన్నారు. ఈ సమ యంలో వచ్చిన గింజలు అధిక నాణ్యత కలిగి ఉంటాయన్నారు.కోకో గింజలకు జాతీయంగా, అంతర్జాతీయ మంచి డిమాండు ఉందన్నారు. 2024 సంవత్సరంలో కిలో నాణ్యమై న కోకో గింజలను రూ. 950 నుంచి రూ. 1,000 వరకు కొనుగోలు చేశార న్నారు. నేడు ధర రూ. 550 నుంచి రూ.650 ఉందన్నారు. కోకోలో ప్రతి సంవత్సరం రెండు కాపులు అంటే సెప్టెంబరు-జనవరి మరియు ఏప్రిల్-జూన్లలో లభిస్తాయన్నారుకోకో ప్రాసెసింగ్:పులియబెట్టుట: గింజలు చుట్టూ వున్న గుజ్జును తొలగించడానికి, మంచి సువాసన, రుచిని కలిగిం చడానికి, గింజలలో అమ్ల తను 5.5కు తీసుకురావ డానికి, వగరును, చేదును తగ్గించడానికి, గింజలో మొలకను చంపడానికి మరియు చుట్టూ వున్న పల్చని తొక్కని తొలగించడానికి పులియ బెట్టుట చాలా అవసరమన్నారు.పులియబెట్టిన 72 గంటల తరువాత గింజలను వేరే పెట్టెలోకి మార్చాలని ఈ విధంగా పులియడానికి 6 రోజులు అవసరమన్నారు.

పులియబెట్టిన గింజలను పల్చగా సిమెంటు గచ్చు మీద గాని, వెదురు చాప మీద గాని 5 - 6 రోజుల వరకు ఎండబెట్టాలన్నా రు. మధ్యలో గింజలను కలియబెడుతూ ఉండా లని. ఎండిన గింజలలో తేమ 67 శాతం మాత్రమే ఉండేలా చూసుకోవాల న్నారు. కృత్రిమంగా ఎండబెట్టుట: వర్షాకా లంలో గింజలను ఎండ బెట్టటానికి "విద్యుత్తు ఓవెన్స్" చాలా ఉప యోగపడతాయని. 72 నుండి 96 గంటలలో గింజలు ఎండటం పూర్త వుతుందన్నారు.నెమ్మ దిగా తక్కువ ఉష్ణోగ్రత వద్ద గింజలు ఎండటం వలన నాణ్యత బాగుం టుందన్నారు.

## ఇష్టపడి కష్టపడి చదవాలి: డా. చప్పిడి

ప్రజాభూమి,రామచంద్రపురం.





ప్రతి విద్యార్థి ఇష్టపడి కష్టపడే విద్యను అభ్యసించాలని డాక్టర్ సప్తై వెంకటేశ్వర పేర్కొన్నారు.ఈమేరకుకాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం చింతపల్లి గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు అలయన్స్ క్లబ్ అఫ్ కాకినాడ పద్మారామ్ క్లబ్ అధ్యక్షులు పెంకే శివ అధ్యక్షతన, స్కూల్ ప్రధానోపాధ్యాయులుఎమ్. వి. ఎస్ రామారావు, స్కూల్ ఉపాధ్యాయురాలు ఎం. వరలక్ష్మి సమక్షంలో 10వ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ పాడ్స్, పెన్స్, పెన్సిల్, స్కేల్ కిట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా అలయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ అలై మాటూరి శిరీష, గౌరవ అతిథిగా జిల్లా ఉప గవర్నర్ అలై పెంకే గోవిందరాజు లు పాల్గొన్నారు ఈ సరర్బంగా డా. చప్పిడి మాట్లాడుతూ త్వరలో 10వ తరగతి పూర్తిచేసుకుని పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతివిద్యార్థి ఒక ప్రణాళిక ప్రకారం సమయాన్ని చదువుకు కేటాయించి ఇష్టపడి చదివితే ఎటువంటి పరీక్షలలో అయినా మంచి ఫలితాలు సాధించవచ్చని అలాగే పరీక్షలు దగ్గరపడుతున్నాయని వత్తిడికి గురికాకుండా ఏ సమయంలో ఏ సబ్జెక్ట్ చదవాలో ఒక టైం టేబుల్ వేసుకుని అలాగే రాత్రి ఎక్కువ సమయం వరకు చదవడం కాకుండా ఉదయం త్వరగా నిద్రలేచి చదవడం వలన మెదడు బాగా పనిచేయడమే కాకుండా ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలిపారు . భవిష్యత్తులో విద్యా పరంగా ఏ మార్గాన్ని ఎంచుకోవాలన్నా 10వ తరగతి పూర్తిచేశాకే అని విద్యార్థులంతా పరీక్షలు అనంతరం మీకు ఇష్టమైన మార్గాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలు అధిరోహించాలని అన్నారు. స్కూల్ హెచ్ ఎం రామారావు మాట్లాడుతూ కాకినాడ నుండి అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంతదూరం వచ్చి ఎగ్జామ్ కిట్లను అందజేయడం చాలా గొప్పవిషయం అని ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహకాన్ని ఇస్తాయని అన్నారు. అనంతరం సుమారు 100 మంది విద్యార్థులకు ఎగ్జామ్స్ కిట్లను ముఖ్య అతిథుల చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి. సి ఎస్ అలై కిరణ్ కుమార్, డిసి అలై వనుం ఉపేంద్రనాథ్, అలై నీలపాల శ్రీనివాస్, అలై కొత్త శ్రీరాములు, అలై కుమార్. ఉపాధ్యాయులు, స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నైట్రోసమైన్‌ల నిర్మూలిద్దాం... క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### అంతర్జాతీయ సెమినార్ లో వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఫార్మాస్యూటికల్స్ లో నైట్రోసమైన్‌ల నిర్మూలిస్తూ.. క్యాన్సర్ రహిత సమాజాన్ని నిర్మిద్దామని వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. సోమవారం ఆదికవి నన్నయ యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో "కంట్రోల్ ఆఫ్ నిట్రోసామినేష్ ఇన్ ఫార్మస్యూటికల్స్ అండ్ అనలిటికల్ టెస్టింగ్" అనే అంశంపై డిపార్టమెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, అమెరికాలోని సైజెన్ ఫార్మాసూటికల్స్ క్వాలిటీ అస్యూరెన్స్ డైరెక్టర్ డా. విష్ణు మారిశెట్టి, నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి, అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డా.నరేష్ కటారి, మాలేషియా ఐ.ఎన్.టి.ఐ. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డా.వి.రవి, ఆంధ్ర యూని వర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల హాజరై జ్యోతిప్రజ్వలన చేసి సెమినార్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లా డుతూ "ఫార్మాస్యూటికల్స్ మరియు అనలిటికల్ టెస్టింగ్‌లో నైట్రోసమైన్‌ల నియంత్రణ" అనే అతి ముఖ్యమైన అంశంపై అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్న నిర్వహకులను అభినందించారు. మన ప్రపంచం ఇప్పుడు క్యాన్సర్ అనే కోలుకోలేని వ్యాధితో బాధపడుతోందని, జీవనశైలి, ఆహా రం, పొగాకు వాడకం, ఆల్కహాల్ వంటి అనేక కారణాలు ఉన్నప్పటికీ, మరొక ముఖ్యమైన కారణం కలుషితమైన మందుల వాడకం అని గుర్తు చేశారు. నైట్రోసమైన్‌ల వంటి కొన్ని విషపూరిత మలినాలు ఆందోళన కలిగించేవిగా నిరూపించబడ్డాయన్నారు. క్యాన్సర్‌కు దారితీసే డి.ఎన్.ఎ. ని మారుస్తుందని చెప్పారు. రోగులు ఉపయోగించే ఔషధం కాబట్టి, రోగి యొక్క భద్రత చాలా ఆందోళన కలిగిస్తుంద న్నారు. నేడు ఫార్మాస్యూటికల్ ప్రపంచం రోగి ఆరోగ్యాన్ని కాపాడే నైట్రోసమైన్ ఫ్రీ మెడిసిన్‌ను అభివృద్ధి చేయడం ద్వారా అక్కడ నియంత్రణలను ఏర్పాటు చేయడానికి బమింగ్ టాపిక్‌పై పని చేస్తోందని అన్నారు. నన్నయ యూనివర్సిటీ కెమిస్ట్రీ ఆచార్య బి.జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ పరిచయం మరియు వివిధ రకాల ఔషదాలలో ఈ నైట్రోసమైన్స్ ఉండే అవకాశాలను సవివరంగా తెలియ పరిచారు. అమెరికా లోని కెమ్ టెక్స్ లాబొరేటరీస్ సైంటిస్ట్ డా.నరేష్ కటారి మాట్లాడుతూ నైట్రోసమైన్స్ ఫార్మేషన్ అండ్ ఎనలిటికల్ టెస్టింగ్ అనే అంశంపై అమెరికా నుండి ఆన్లైన్ ద్వారా ఉపన్యసించారు. మాలేషియా ఐ.ఎన్.టి.ఐ. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డా.వి.రవి మాట్లాడుతూ నైట్రోసమైన్ కంట్రోల్స్ ఇన్ డ్రగ్ సింథసిస్ అనే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. నన్నయ యూనివర్సిటీ, గీతం యూనివర్సిటీ నుండి పెర్కిన్ ఎల్మర్ సంస్థల నుండి 12 మంది అభ్యర్థులు పోస్టర్ ప్రెజెం టేషన్ చేశారు. వీరికి సర్టిఫికెట్లను అందజేశారు. ఆంధ్ర యూనివర్సిటీ కెమిస్ట్రీ ప్రొఫెసర్ ఎస్.పాల్ డగ్లస్, ఎన్.ఐ.టి. కెమిస్ట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.అమరేందర్ రెడ్డి పోస్టర్ ప్రెజెంటేషన్ కు జడ్జీలుగా వ్యవహరించారు. చక్కని సెమినార్‌ను నిర్వహించిన నిర్వహకులను ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల అభినందించారు. అనంతరం అతిథు లను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెమినార్ కన్వీనర్ ఆచార్య బి.జగన్మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ విభాగాధిపతి డా.కె.దీప్తి,అధ్యాపకులు డా.ఎస్.రామకృష్ణ డా.సిహెచ్. మురళీకృష్ణ, డా.సిహెచ్. వెంకట పద్మరావు పాల్గొన్నారు.

## తూర్పు గోదావరి జిల్లా ప్రశాంతంగా ప్రారంభం అయిన 10వ తరగతి పరీక్షలు

### జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పరిశీలన

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



రాజమహేంద్రవరం పట్టణంలోని లాలా చెరువు మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లో పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షల కేంద్రం లో మౌలిక సదుపాయాలు కల్పించడం వివరాలు అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు . విద్యార్థుల కి తగిన విదంగా త్రాగునీటి సరఫరా విధానం, పరీక్ష కేంద్రంలో వైద్య శిబిరం ఏర్పాటు పై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మాల్ ప్రాక్టీస్ కి అవకాసం లేకుండా సజావుగా పరీక్షలు నిర్వహించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్య అధికారి కె వాసుదేవ రావు ఉన్నారు. స్థానిక దానవాయిపేట మునిసిపల్ కార్పొరేషన్ హై స్కూల్ పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, అక్కడి ఏర్పాట్ల పై అధికారులకి సూచనలను చెయ్యడం జరిగింది.

# త్రాగునీరు సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

**- సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా**

**- టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర**

**ప్రజాభూమి, వేంపల్లె**



మండలంలోని ఆయా ప్రాంతాలతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో తాగునీరు సమస్య లేకుండా శాస్వత పరిష్కారానికి కృషి చేస్తామని టిడిపి మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర అన్నారు. స్థానిక పట్టణంలోని రెడ్డయ్య కాలనీ, రాజీవ్ నగర్ కాలనీ, కడప రోడ్డులో ఉన్న వివేకానంద రెడ్డి కాలనీలో తన సొంత నిధులతో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గత వైకాపా పాలనలో పాపాగ్నినది నుంచి ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాలు జరిపారని, దీంతో తాగునీటి ఎద్దడి తలెత్తినట్లు వెల్లడించారు. అలాగే కొన్ని ప్రాంతాల్లో బోర్లు అన్యాక్రాంతం అయినా చోట్ల కొత్త బోర్లు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సమస్య తలెత్తకుండా శాస్వత పరిష్కార మార్గం చూపుతామన్నారు. ఈ విషయాన్ని తమ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.రవీంద్రనాథ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారన్నారు. అంతేకాకుండా పారిశుధ్యం, ఇతరత్రా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# వైయస్ భాస్కర్ రెడ్డి ని కలిసిన మైనార్టీ నాయకులు

## పలు విషయాలపై చర్చ

**ప్రజాభూమి, పులివెందుల**



వైకాపా నాయకుడు వైయస్ భాస్కర్ రెడ్డి ని జిల్లా వైసీపీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూరుల్లా, రాష్ట్ర వైసిపి వాణిజ్య జనరల్ సెక్రటరీ రాయల్ బాబు, సన్ సార్, అత్తార్ లు సోమవారంహైదరాబాదులోని వైయస్ భాస్కర్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లిం నాయకుల కు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు ఆయన తెలి యజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైన మాసమన్నారు. ఒక్కపొద్దులు ఉన్న వారిని ఆయన ప్రత్యేకంగా అడిగినట్లు తెలిపారు. అనంతరం పులివెందుల పరిస్థితులపై వారితో వైఎస్ భాస్కర్ రెడ్డి చర్చించారు. అంతకుముందు గా మైనార్టీ నాయకులు వైఎస్ భాస్కర్ రెడ్డిని, దుష్యాల్వాతో సత్కరించారు. అనంతరం హైదరా బాదులో ఉన్న దేవిరెడ్డి శివశంకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా వారు కలిసి ఆయనను దుశాల్వాతో సత్కరించారు. వారితో దేవి రెడ్డి శివశంకర్ రెడ్డి పులివెందుల నియోజకవర్గం ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపినట్టు చెప్పారు.

# మాజీ సైనికుల సమస్యలపై సమావేశం

**ప్రజాభూమి పోరుమామిళ్ల :**



మాజీ సైనిక్ సమస్యలపై పోరుమామిళ్ల మాజీ సైనికుల కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డైరెక్ట్ సైనిక్ వెల్ఫేర్ ఆంధ్రప్రదేశ్ బ్రిగేడియల్ వి. వెంకటరెడ్డి వి.ఎస్. యం. మరియు జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి అబ్దుల్ రజాక్ వారి టీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోరుమామిళ్ల అమర్ జవాన్ మాజీ సైనిక్ అసోసియేషన్ మాజీ సైనికులతో వారి సాధక బాధలను అడిగి తెలుసుకుని దానికి తగిన చర్యలు ఎలా తీసుకోవాలో వివరంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో మేజర్ డాక్టర్ కార్తీక్ ప్రెసిడెంట్ కెప్టెన్ సవరం సుబ్బరాయుడు, గౌరవ అధ్యక్షులు కెప్టెన్ నారాయణ, జనరల్ సెక్రెటరీ రుద్రవరం శ్రీనివాసులు, సుబేదార్ వై.వి. రెడ్డి, అవల్దార్ కృష్ణారెడ్డి, సుబేదార్ బాలిరెడ్డి, చంద్రయ్య వీరనారీలు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలో పదవ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి పట్టణంలోని పది పరీక్షా సెంటర్లను అధికారులు ఏర్పాటు చేశారు. పట్టణంలోని పది పరీక్షా కేంద్రాలలో 1666 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 12 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఈఓ 2 రామానాయు డు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద డిఎస్పి మురళి నాయక్ ఆదేశాల మేరకు సీఐ నరసింహులు గట్టి బందోబస్తును ఏర్పాటు చేశారు.

# దంపతులను ఆశీర్వదించిన రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.వి.సతీష్ కుమార్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల మండలం నల్లపురెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ మోపురి గోపాల్ ,సావిత్రి ల కుమార్తె సుకిత, సందీప్ ల వివాహానికి హాజరు కాలేకపోవడంతో సోమవారం నల్లపురెడ్డి పల్లె గ్రామంలోని వారి నివాసానికి వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్ వి . సతీష్ కుమార్ రెడ్డి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిష్ వెంకటరెడ్డి, నల్లపురెడ్డి పల్లె గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన పది పరీక్షలు

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు:**



10వ తరగతి పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణంలో ఏర్పాటు చేసిన 23 సెంటర్లకు గానూ 3770 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వుండగా 3653 మంది హాజరవ్వగా 17 మంది గైర్హాజరయ్యారని విద్యాశాఖ అధికారులు తెలిపారు. కాగా తొలి రోజు విద్యార్థులు కాస్త త్వరగా సెంటర్ వద్దకు చేరుకుని, వారి రూమ్ ను సరి చూసుకొని పరీక్ష రాశారు. తొలి రోజు ఎక్కడా కూడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోలేదు.

# గానుగపెంట హనుమంతరావు సాహితీ కృషి అభినందనీయం

## పోతిరెడ్డి నాగార్జునరెడ్డి మాజీ ప్రభుత్వ సలహాదారు

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**



బద్వేల్ కు చెందిన ప్రముఖ సాహితీవేత్త ,భారత రాష్ట్రపతి అవార్డు గ్రహీత విద్వాన్, డాక్టర్ ,గానుగపెంట హనుమంత రావు నిర్విరామ సాహితీ కృషి ఎంతో అభినందనీయమని మాజీ ప్రభుత్వ సలహాదారు పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఏపీపోతిరెడ్డి నాగార్జునరెడ్డి కొనియాడారు. సోమవారం బద్వేలులోని మహా కవయిత్రి మొల్ల సాహితీ పీఠం కార్యాలయంలో హనుమంతరావును నాగార్జున రెడ్డి ,చవ్వా వెంగల్రెడ్డి హనుమంతరావును స్వగృహంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, కవయిత్రి మొల్ల బద్వేల్ వద్ద గోపవరంలో 15 16 శతాబ్దాలలో వెనుకబడిన కుమ్మరి కులంలో జన్మించి, రామాయణాన్ని రాసిందన్నారు. ఆమెను వెలుగులోకి తీసుకుని వచ్చి, రెండుదశాబ్దాలుగా సాహిత్య పీఠం ద్వారా సాహితీ సేవ చేస్తున్నగానుగపెంట హనుమంతరావు బద్వేల్ నియోజకవర్గ వాసి కావడం, జిల్లాకి గర్వకారణం అన్నారు. ఆయన నందలూరు ,చల్లగిరిగె ల, ఆడపూరు బౌద్ధారామము, కవయిత్రి మొల్ల మొదలగు చారిత్రక ప్రదేశాల విశేషాలపై పరిశోధనలు చేసి పుస్తకాలను రచించారన్నారు. తెలుగు రామాయణ తొలి రచయిత్రి మొల్లమాంబ విగ్రహాలను గోపవరం ,కడపలో ప్రతిష్టించి, తపాలా బిళ్ళ, తపాలా కవరు, ఆమె పేరుతో విడుదల చేయించారన్నారు. ఆ మహా కవయిత్రి సాహితీ జయంతి ఉత్సవాలను జిల్లావ్యాప్తంగా , 8 చోట్ల చేసి మహిళల్లో చైతన్యం తీసుకువచ్చారన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డిని ఒప్పించి, కోటీ 17 లక్షల రూపాయల నిధులను ఏపీ మొల్ల హరిత రెస్టారెంట్ పర్యాటక కేంద్ర భవనానికి విడుదల చేయించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. హనుమంతరావు మాట్లాడుతూ, మనిషై పుట్టిన ప్రతివాడు ఏదో ఒకటి సాధించి, సమాజానికి గుర్తుండే కార్యక్రమాలు చేయాలన్నారు. నాగార్జున రెడ్డి తనకు మంచి మిత్రుడు అని, వారి కుటుంబం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డికి, ఆయన కుమారుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికిఎంతో ఆత్మీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో వెంగల్ రెడ్డి, సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జీవి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ కు రుణపడి ఉంటాం

**ప్రజాభూమి పోరుమామిళ్ల:**





శ్రీ అవధూత కాశి నాయన మండలంలోని జ్యోతి క్షేత్రంలో ఫారెస్ట్ అధికారులు ఇటీవల పలు భవనాలను కూల్చివేసిన విషయం తెలిసిందే.. ఈ విషయంపై నారా లోకేష్ స్పందించి ఆయన తరపున ఖాదీ, గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరిని జ్యోతి క్షేత్రానికి పంపించి పునర్నిర్మాణ పనులు పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండాలని ఆదేశాలు ఇచ్చారు.. అప్పటినుండి పనులు పూర్తయ్యే వరకు ఆయన పర్యేక్షిస్తున్నారు.. దీంతో స్థానిక టిడిపి నాయకులు పునర్నిర్మాణ పనులు పూర్తయిన భవనం వద్ద థాంక్యూ లోకేష్ అనే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లక్షలాదిమంది జ్యోతి క్షేత్ర భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా స్పందించిన వెంటనే కూల్చివేతలను పునర్నిర్మించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నారా లోకేష్ నిలిచిపోయారన్నారు.. కూటమి ప్రభుత్వం మాట చెప్పిందంటే పూర్తి చేసే వరకు నిద్రపోమన్నారు.. మంత్రి నారా లోకేష్ కు కాశిరెడ్డి నాయన భక్తులు ఎప్పటికీ రుణపడి ఉంటామని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమల చైర్మన్ కేకే చౌదరి, టిడిపి నాయకులు రాజా రెడ్డి, రవీంద్రారెడ్డి, గురివిరెడ్డి, బిజీ వేముల రాజశేఖర్ రెడ్డి, నరసింహారెడ్డి,రమణారెడ్డి, కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, కల్వకురి రమణ, రోహిత్ రెడ్డి,గురువయ్య, విజయ్ కుమార్ రెడ్డి,సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# 20మంది మహిళలకు శ్రీమంతం


**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో సి.వి. యస్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ మరియు సి.వి.యస్ చారిటబుల్ ట్రస్టు వారి సహకారంతో సోమవారం సూపర్ బజార్ రోడ్డులోని కాళహస్తయ్య వీధి అంగన్వాడి కేంద్రం నిర్వాహకురాలు కల్పన సహాయంతో దాదాపు 20మంది గర్భిణీ స్త్రీలకు సామూహిక శ్రీమంత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదరణ సంస్థ గౌరవాధ్యక్షులు చిప్పగిరి ప్రసాద్, గౌరవ సలహాదారు సి.వి.సుబ్బారావు, సి.డి.పి.ఓ. హైమావతి, ప్రముఖ న్యాయవాది సి.వి.జయలక్ష్మి విచ్చేశారు. ఈ సందర్భంగా చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ జీవితంలో శ్రీమంతం అనేది జీవితంలో మరచిపోలేని ఘట్టమనీ తెలిపారు. సి.వి. సుబ్బారావు మాట్లాడుతూ ప్రపంచంలో నే తల్లికి ఎంతో గొప్ప విలువ గౌరవం ఉన్నదని పేదరికంలో ఉన్న వారు కూడా ఎంతో కష్టపడి ఉన్నతమైన స్థానాలలో ఉన్నారని తెలిపారు. సామూహిక శ్రీమంతం కార్యక్రమం చేయడానికి ముందుకు వచ్చిన సి వి. యస్ గ్రూప్స్ మరియు ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారిని అభినందించారు. అలాగే ప్రముఖ న్యాయవాది సి. వి. జయలక్ష్మి మాట్లాడుతూ తమ తల్లితండ్రుల తరపున సేవా కార్యక్రమాలు చేయాలన్న సంకల్పంతోనే సమాజ సేవ చేస్తున్నామని తెలిపారు. అలాగే ప్రతి గర్భిణీ స్త్రీ మంచి పౌష్టిక ఆహారం తీసుకుంటే వారి బిడ్డలు ఆరోగ్యంగా పుడతారని తెలిపారు.

# : బ్రహ్మోత్సవాలలో భక్తుల సౌకర్యం,భద్రత కోసం ప్రత్యేక చర్యలు :జిల్లా ఎస్పీ ఐ.జి అశోక్ కుమార్

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామివారి బ్రహ్మోత్సవాలు శ్రీరామనవమి సందర్భంగా ఏప్రిల్ ఐదు నుండి వైభవంగా నిర్వహించబడతాయి ఈ సందర్భంగా. జిల్లా ఎస్పీ ఈ జి అశోక్ కుమార్ కడప డిఎస్పి వెంకటేశ్వర్లు, ఒంటిమిట్ట సీఐ బాబు,ఎస్ఐ శివప్రసాద్ తో కలిసి కళ్యాణ వేదిక, సీఎం గెస్ట్ హౌస్, రామాలయం పరిసర ప్రాంతాలను పర్యవేక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు సీతారాముల కల్యాణోత్సవం, రథోత్సవం వంటి ప్రత్యేక కార్యక్రమాలతో భక్తులను ఆకట్టుకుంటాయి. భక్తుల సౌకర్యం, భద్రత కోసం జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉత్సవాల సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను సూచించారు. అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా , టీటీడీ విజిలెన్స్ సిబ్బంది, జిల్లా పోలీసు యంత్రాంగం కలిసి కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు విస్తృత ఏర్పాట్లు .అన్నప్రసాదాల పంపిణీ, తాగునీటి సదుపాయం, పార్కింగ్, పారిశుద్ధ్యం వంటి అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారిస్తారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు,ఉత్సవాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై,భక్తులు శాంతి, భద్రతతో ఉత్సవాలను ఆనందించేందుకు పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

# మత్తు పదార్థాలతో భవిత చిత్తు- ప్రొద్దుటూరు త్రీ టౌన్ సీఐ గోవింద రెడ్డి

**ప్రజాభూమి, ప్రొద్దుటూరు**



మత్తు పదార్థాల వల్ల భవిష్యత్తు అంధకారం అవుతుందని ప్రొద్దుటూరు త్రీ టౌన్ సీఐ గోవింద రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు 3 వ పట్టణ పి.ఎస్ పరిధిలోని వైయస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పోలీస్ కళాజాత బృందం ఆధ్వర్యంలో సోమవారం యువతా మేలుకో పేరిట మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ నాటక ప్రదర్శన నిర్వహించారు. పోలీస్ కళాజాత బృందం ప్రదర్శించిన నాటకం విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈ సందర్భంగా 3 వ పట్టణ సి.ఐ మాట్లాడుతూ సమాజంలో యువత మత్తుకు అలవాటు పడి బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, అంతేగాక చిన్నచిన్న పరిశ్రమలలో పనిచేసే కార్మికులు, కూలీలు వీటికి అలవాటు పడి కుటుంబాలు కూడా చిన్నాభిన్నం అయ్యే పరిస్థితులు దాపరిస్తున్నాయన్నారు. తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా తమ పిల్లలు ఉన్నతమైన స్థాయిలో ఉంటారని కలలుగన్న వారి కలలను కల్లలుగా చేస్తున్నారని, మత్తు పదార్థాల సేవనం వల్ల మైండ్ తో పాటు, విచక్షణా శక్తిని కోల్పోతున్నారని, సామాజిక, మానసిక, శారీరక, అనారోగ్యాలు, ప్రాణాంతక వ్యాధుల బారిన పడుతూ సమాజం నుండి దూరమవుతున్నారన్నారు.

పలువురు మత్తు పదార్థాలకు అలవాటు పడి, డబ్బుల కోసం నేరాలు హత్యలకు సైతం పాల్పడుతూ, మంచి భవిష్యత్తును కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా యువత కీలకమని, ఎవరూ మత్తు పదార్థాల జోలికి వెళ్లకూడదన్నారు. కళాశాల సమీప ప్రాంతాలలో కానీ చుట్టుపక్కల ప్రాంతాలలో కానీ ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారన్న సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందిస్తే వారి వివరాలను గోప్యంగా కూడా ఉంచుతామన్నారు. పోలీసు యంత్రాంగం గంజాయి ఏ మూల విక్రయించినా దాడులు నిర్వహిస్తు, రూపుమాపేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, గంజాయి ఎక్కడెక్కడ ఉందో వాటి మూలాలకు వెళ్లి చర్యలు తీసుకుంటామన్నారు. యువత మత్తుకు అలవాటు పడి భవిష్యత్తును విచ్ఛిన్నం చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని సూచించారు. సమాజాన్ని కాపాడాల్సిన యువత బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సూచించారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు నో చెప్పి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకొని తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేస్తూ ఉన్నతంగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఫ్యాక్షన్ జోన్ ఇన్స్పెక్టర్ కె. రమణా రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ పన్ను బకాయిలు చెల్లించండి

**ప్రజాభూమి, రాప్తాడు, కనగానపల్లి :**



గ్రంథాలయ పన్ను బకాయిలు వెంటనే చెల్లించి గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కనగానపల్లి గ్రంథాలయ శాఖ అధికారి గోవిందు సోమవారం ఈ ఓ ఆర్ డి అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జయచంద్రకు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి గోవింద మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి, పుస్తకాల కొనుగోలుకు, జీతభత్యాలకు ,కరెంటు బిల్లులకు తదితర అవసరాలకు గ్రంథాలయ పన్నులు మాత్రమే మార్గమని వీలైనంత తొందరగా గ్రంథాలయ బకాయిలు గ్రంథాలయ సంస్థకు చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారులు వచ్చే నెలలో గ్రంథాలయబకాయలు చెల్లిస్తామని తెలిపినట్లు తెలిపారు

## జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్ష హాల్లో వివాదం

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ ఓవరాక్షన్ వివాదానికి దారి తీసింది. పరీక్ష హాల్లోకి ఎగ్జామ్ ప్యాడ్లు అనుమతించబోమని హెచ్ఎం నిర్ణయం తీసుకోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురయ్యారు. ఈ నిర్ణయానికి తల్లిదండ్రులు తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని,వారిహక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. పరిస్థితిని సమీక్షించిన మండ 5Gల విద్యాధికారి. రాందాస్ నాయక్ వెంటనే జోక్యం చేసుకుని, సమస్యను పరిష్కరించారు. ఎగ్జామ్. ప్యాడ్లను అనుమతిస్తూ విద్యార్థులకు న్యాయం.జరిగేలా.చర్యలుతీసుకున్నారు. ఈ ఘటనతో స్కూల్ యాజమాన్యం తీరుపై విమర్శలు. వ్యక్తమవుతున్నాయి.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు రాకుండా అధికారుల పర్యవేక్షణ అవసరమని ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు.అభిప్రాయపడుతున్నారు.

## వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం





ప్రజాభూమి మార్కాపురం

.మార్కాపురం వాసవి జాగృతి క్లబ్ ఆధ్వర్యంలో.వాసవిమాత.అభిషేకం.శాంతిహెూమంనిర్వహించారు అనంతరంవాసవి జాగృతి క్లబ్అధ్యక్షురాలుగాగుడి గుంట్ల రేవతి కార్యదర్శిగాభాస్కర్ కోశాధికారిగా ఇమ్మడిశెట్టి ప్రశాంతి సభ్యులను ఎన్నుకోవడం జరిగింది అనంతరం. ముఖ్యఅతిథులుగా అంతర్జాతీయ వాసవి జాగృతి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో వాసవిమాత అభిషేకం శాంతిహెూమంనిర్వహించారవాసవి జాగృతి క్లబ్ తొలి కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారోత్సవం ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆర్యవైశ్యుల వ్యాపార అభివృద్ధి కొరకు నిర్వహించిన సమావేశంవిజయవంతంఅయినట్లు జాగృతి సభ్యులు తెలియజేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ అధ్యక్షులు డాక్టర్ వేణుగోపాల్ వాసవి వ్యాపార వికాస్.కోఆర్డినేటర్. రంగా.చంద్రశేఖర్.తదితర.వ్యాపారసంస్థనాయకులు పాల్గొన్నారు. గోల్డ్ విజేత గానాయుడు బజారుకు చెందిన పువ్వాడప్రవల్లికసొంతంచేసుకున్నట్టు తెలిపారు

## పిఆర్సి,హెల్త్ కార్డ్స్ సమస్య పరిష్కరించాలంటూ విశ్రాంత ఉద్యోగుల డిమాండ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు నిరసన పి.ఆర్.సి తో పాటు హెల్త్ కార్డులు వెంటనే విడుదల చేయాలని కొద్దిసేపు నీరస తెలియజేసి అనంతరంసబ్ కలెక్టర్ కి వినతి. పత్రం అందజేశారు

## శ్రీ భగవాన్ సత్య సాయి బాబా 100వ పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంఎన్ఎస్నగర్లో వెలసిన శ్రీ భగవాన్ సత్య సాయి బాబా100వ.పుట్టినరోజు.సందర్భంగా పెద్ద ఆరవీడు మండలం చెంచుగూడెం లో.భగవాన్ శ్రీ సత్య సాయి.బాబా. చిత్రపటానికి. పూలమాలవేసి ఆశీర్వచనాలు చేసినా అనంతరం. ఎలిమెంటరీ స్కూల్ నందు. స్త్రీలకు చీరలు మగవారికి చొక్కాలు.బనియన్లు. అందజేయడం .జరిగింది.అనంతరం.డాక్టర్ చెప్పల్లపల్లి. కనకదుర్గ. డాక్టర్. విజయ్. డాక్టర్.కిరణ్. వారి.సహకారంతో స్త్రీలకు రక్త పరీక్షలు.కావలసిన మందులు పురుషులకు థైరాయిడ్ ఈసీజీ.షుగర్. బీపీ.వంటి .మొదలగు. టెస్టులు.చేసి. వారికి. కావలసిన మందులు.అందజేయడం జరిగింది అనంతరం సుమారు 500 వందల మందికి. భోజనం. ఏర్పాట్లు చేశారు ఈ సందర్భంగా దేవస్థాన కన్వీనర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.సత్య.సాయిబాబాబాబా పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఏదోక వెనక పడ్డ ప్రాంతమైన చెంచు గూడాల లో గాని తండాలలో గాని.ప్రతిసంవత్సరం ఉచిత సేవా కార్యక్రమాలు సాయిబాబా.ట్రస్టుద్వారా. కార్యక్రమాలు. నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు అనంతరం ఆదియోగి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బొంతల కృష్ణ ఆధ్వర్యంలో సుమారు 50 మంది పిల్లలకు ఉచితంగా పలకలు బలపాలు అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో తంగిరాల రామ్ రెడ్డి తంగిరాల రామిరెడ్డి కంభం బిక్షంజంగం.గుంట్లసత్యనారాయణ దోర్నాల రమణారెడ్డి గోల్కొండ శ్రీధర్ చెన్నయ్య. జక్కా సుబ్రహ్మణ్యం. చంద్రన్న గుండ్ల సుబ్బారావు పేరం సత్యం పోలిశెట్టి లక్ష్మీనారాయణ బై శాని రూపేష్ మునిస్వామి కోఆర్డినేటర్ వై సాని నాగేశ్వరరావు. చిత్తారి. రంగనాయకులు గురుమూర్త మొగులూరు. మల్లికార్జునసుబ్బారావు పలువురు సాయి భక్తులు పాల్గొన్నారు

## మండలంలో ప్రశాంతంగా 10 వతరగతిపబ్లిక్ పరీక్షలు..!

ప్రజాభూమి ,చంద్రగిరి:

చంద్రగిరి మండలంలోఏడు సెంటర్లుయందుపదవ తరగతిపబ్లిక్ పరీక్షలుప్రశాంతంగా జరిగాయి.సోమవారం జరిగిన 10వ తరగతిపబ్లిక్ పరీక్షలకు మొత్తం1100అభ్యర్థులుపాల్గొనవలసి ఉండగా 12 మందిఅభ్యర్థులు పరీక్షహాజరుకాలేదు. 1088మందిపరీక్షకు హాజరయ్యారు. ఇందులో1)ప్రభుత్వబాలుర హై స్కూల్ నందు 232 మంది,2)శ్రీ పద్మావతి జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ నందు 240మందికి ముగ్గురు, ,3)రంగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 70మందికి ఒక్కరు, తొండవాడ జిల్లా పరిషత్ హై స్కూల్ నందు195 మంది కి ఒక్కరు, పనపాకం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు64 మందికి ఒక్కరు,6)చంద్రగిరి శ్రీ చైతన్య చిల్డ్రన్స్అకాడమీ నందు164 మందికి ఇద్దరు,7)శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు135 మందికి నలుగురు మొత్తం 12 మంది పరీక్షలకు హాజరుకాలేదు. మొత్తం1100 మంది హాజరు కావలసి ఉండగా 12మందిగైర్హాజరుకావడంతో1088మందిపరీక్షలకు హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలను ఎంఈఓ లలిత కుమారి ఎంఈఓ 2 భాస్కర్ బాబుతనిఖీలు నిర్వహించారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు ఇచ్చిన ప్రజలపై మున్సిపల్ కమిషనర్ దురుసు ప్రవర్తన

### ఆక్రమించుకున్న రస్తా తొలగించాలని ఫిర్యాదు చేస్తే చిందులేసిన మున్సిపల్ కమిషనర్
### కార్యాలయంలో నిరసన వ్యక్తం చేసిన స్థానికులు

ప్రజాభూమి, పులివెందుల



ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ను ఏర్పాటు చేసి ప్రజలు ఫిర్యాదు చేస్తే సమస్యల పరిష్కారం అవుతాయని చెబుతున్నప్పటికీ అందుకు విరుద్ధంగా పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు ఫిర్యాదు చేసిన వారిపై దురుసుగా ప్రవర్తించిన సంఘటన సోమవారం పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో చోటుచేసుకుంది. పట్టణంలోని దర్గా వీధిలో 4-3-493 (15) డోర్ నెంబర్ గల ఇంటిలో ఉన్న ఒక వ్యక్తి రస్తాను ఆక్రమించుకొని కాంపొండును ఏర్పాటు చేసుకున్నారు. ఆ ఇంటి వెనకవైపు ఉన్న గృహ, ప్లాట్ల యజమానులు రస్తాలో నిర్మించిన కాంపౌండ్ వాల్ ను తొలగించి యధావిధిగా రాస్తాను కల్పించాలని దాదాపు ఆరు సంవత్సరాల నుంచి మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ అధికారులకు వినతి పత్రం అందజేస్తూ వస్తున్నారు. అయితే సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహిం చే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో స్థానికులు రోడ్డును ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని దిశలలో రస్తా అని ఉన్న రిజిస్టర్ పత్రాలతో, ఆనాడు కమిషనర్ కు అందించిన వినతి పత్రం, సర్వేయర్ ప్రభాకర్ సర్వే చేయించి రస్తా అని ఇచ్చిన ధ్రువీకరణ పత్రంతో పాటు పాటు వినతి పత్రం అందజేశారు. దీంతో కమిషనర్ ఒక్కసారిగా ఫిర్యాదు చేసిన వారిపై మండిపడ్డారు ఆరు సంవత్సరాల నుంచి ఏం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. చేస్తాంలే, చూస్తాంలే దురుసుగా ప్రవర్తించాడు. ఇంట్లో మగవాళ్లు ఉంటే నోటీస్ లేకుంటే ఇవ్వమని చెప్పేసరికి, అర్జీ ఇవ్వడానికి వచ్చిన వారు నోటీసు ఇంట్లో ఎవరు ఉంటే వారికి ఇస్తారు కదా ఇంటికి తాళం వేసి ఉంటే ఇంటి గోడకు అతికిస్తారు అని కమిషనర్ను ప్రశ్నించారు దీంతో కమిషనర్ ఏమి చేసుకుంటారో చేసుకోండి, అధికారులకు కంప్లైంట్ ఇస్తే తనను ట్రాన్స్ఫర్ చేస్తారు, లేదా కొడతారేమో కొట్టండి అని దురుసు గా ప్రవర్తించేసరికి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. తమకు న్యాయం జరిగే వరకు కార్యాలయం వద్ద నిరసన నిరసన వ్యక్తం చేస్తామని భీష్మించారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్త వాతావరణ చోటుచేసుకుంది

### ఎట్టకేలకు దిగివచ్చిన కమిషనర్, ఆక్రమణలు తొలగిస్తామని హామీ

రస్తాలో ఆక్రమణకు గురైన కట్టడాలను తొలగించి యధావిధిగా రస్తాను కొనసాగిస్తామని మున్సిపల్ కమిషనర్ రాముడు హామీ ఇచ్చారు. ఆక్రమణలను తొలగించాలని ఫిర్యాదు చేస్తే కమిషనర్ తమపై దురుసుగా ప్రవర్తించాడని నిరసన కార్యక్రమం చేపట్టిన ప్రజలకు కమిషనర్ హామీ ఇచ్చాడు. రెండు, మూడు రోజులలో ఆక్రమణ తొలగిస్తామని కమిషనర్ చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.



## వైభవంగా కుర్ల పల్లయ్య, పెదయ్య స్వామి ఊరేగింపు

ప్రజాభూమి ,రాప్తాడు, కనగానపల్లె :



మండల కేంద్రం కనగానపల్లిలో ఆదివారం ధర్మపురి గ్రామంలో వెలసిన ధర్మపురి కుర్లపల్లయ్య స్వామి, కనగానపల్లి పెద్దయ్య స్వామినీ కురుబ కులానికి చెందిన పామాల వంశస్థులు వైభవంగా ఊరేగించారు. కనగానిపల్లికి చెందిన పామాల క్రిష్టప్ప, ముత్యాలమ్మ దంపతులు తమ ఇంటి ఇలవేల్పు అయిన కుర్లపల్లయ్య స్వామిని శ్రీ సత్యసాయి జిల్లాలోని ధర్మవరం మండలంలోని ధర్మపురి గ్రామం నుంచి కనగానిపల్లికి తీసుకొచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుర్లపల్లయ్య స్వామి తో పాటు కనగానిపల్లిలో వెలసిన పెదయ్య స్వామిని కనగానపల్లెలో రాత్రంతా భక్తిశ్రద్ధలతో రెండు స్వాములను ఊరేగించారు. మళ్లీ సోమవారం సాయంత్రం కూడా భక్తి శ్రద్ధలతో గ్రామంలో ఊరేగించారు. భక్తులు టెంకాయలు కొట్టి మొక్కలను తీర్చుకున్నారు.

## గృహ నిర్మాణదారులకు అదనపు సాయం

ప్రజాభూమి ఒంటిమిట్ట:



గతంలో ప్రభుత్వం నుండి మంజూరై, ఇంకా పూర్తికాని ఇళ్ళకు ప్రభుత్వం నుండి అదనపు సహాయం అందజేస్తున్నట్లు సంబందిత ఇంఛార్జ్ ఏ ఈ సాయి దీప్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒంటిమిట్ట మండలంలో ఈ అదనపు సాయం ద్వారా 260 మందికి లబ్ది చేకురానుంది. వీరిలో ఎస్ సి లు 120, బిసి లు 130, ఎస్ టి లు 10 మంది ఉన్నారు. ఎస్ సి, బిసి లకు 50,000/- ల రూపాయలు, ఎస్ టి లకు 75,000/- రూపాయలు అదనంగా ప్రభుత్వం ద్వారా సహాయం అందనుంది.కావున ఇల్లు ఇంకా పూర్తిగా నిర్మించుకోని లబ్దిదారులు వారి కుల ధృవీకరణ పత్రాన్ని తయారు చేసుకుని వారికి సంబందించిన సచివాలయానికి వెళ్లి ఇంజనీరింగ్ అధికారి ని సంప్రదించాలి అని తెలిపారు.

## విలువలతో కూడిన విద్య అవసరం

### - ఘనంగా అక్షర బాలికల జూనియర్ కళాశాల వీడ్కోలు సమావేశం

ప్రజాభూమి, వేంపల్లె






విలువలతో కూడిన విద్య ప్రస్తుత సమాజానికి ఎంతో అవసరమని మహిళా ఎంట్రప్రిన్యూర్స్ రమీజా, సుష్మా లు అన్నారు. సోమవారం స్థానిక అక్షర బాలికల జూనియర్ కళాశాల సీనియర్ విద్యార్థుల వీడ్కోలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు తమ కాళ్ల మీద నిలబడేందుకు అవసరమైన క్రమశిక్షణతో విద్యను అందిస్తున్న అక్షర కళాశాల యాజమాన్యాన్ని అభినందించారు. అమ్మాయిలకు ప్రత్యేకంగా కళాశాలను స్థాపించడం పట్ల, గ్రామీణ ప్రాంతాల విద్యార్థినిలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అలాగే కళాశాల కరస్పాండెంట్ భూమిరెడ్డి విజయ భారతి మాట్లాడుతూ అత్యధిక ప్రభుత్వ స్కాలర్షిప్ తో పాటు ప్రైవేట్ స్కాలర్షిప్ లను సాధించి విద్యార్థుల తల్లిదండ్రులకు ఫీజు భారం పడకుండా ఉండేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినీలకు ఇంటర్మీడియట్ బోధన, పోటి పరీక్షలకు తర్ఫీదు ఇస్తున్నట్లు చెప్పారు. అంతేకాకుండా చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తూ అత్యధిక పథకాలు సాధించిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. విద్యార్థినీలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విజయ్ కుమార్ రెడ్డి, సుబహాన్, ప్రదీప్ కుమార్, షాహిదా, ప్రమీల, ఆరీఫా, శివకేసరి తదితరులు పాల్గొన్నారు.



## వాసవి, విజన్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినిలకు ఎగ్జామ్ ప్యాడ్ లు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం వాసవి విజన్ క్లబ్, వారు, రాయవరం, కస్తూర్బా గాంధీ బాలికల ఉన్నత పాఠశాల నందు ఐతా.శ్రీనివాసులు.సహకారముతో(వీరి కుమారుడు అవినాష్ వివాహ సందర్భమున) ప్లాస్టిక్ ఎగ్జామ్ ప్యాడ్స్, పోలేపల్లి సాయి శ్రీనివాస్ సహకారముతో.పెన్నులు.విద్యార్థులకు అందిచడము జరిగినది, అనంతరం.గవర్నర్ వాసవియన్ గోల్డ్ స్టార్ V207 A. గంగిశెట్టి కిరణ్ కుమార్. మాట్లాడుతూ 10వ తరగతి.చదువుతున్న.విద్యార్థినిలకు అందరికీ ముందుగా శుభాకాంక్షలు. విద్యార్థినులుపరీక్షలనుపట్టుదలతోచదివిమీస్కూల్.కువందకు 100% మార్కులు వచ్చే విధంగా కష్టపడి చదవాలని మీకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని మీరందరూ ప్రభుత్వ స్కూల్లో చదువుతున్నారు కాబట్టి.ఎంతో.కొంత.సహకారంఅందించాలని ఉద్దేశంతో మీకు ప్యాడులు ఇవ్వడం జరుగుతుందిఅనిఅన్నారు. అనంతరం ఇంటర్నేషనల్. ప్రోగ్రాం. కోఆర్డినేటర్. పోలేపల్లి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు మీ జీవితానికి మొదటి మెట్టు అని కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు టెన్ పర్సెంట్ మార్కులు తెచ్చుకోవాలని ఆయన ఈ సందర్భంగా మాట్లాడారుఈ కార్యక్రమమునకు ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, సెక్రటరి: మోటపోతులకిషోరక్లబ్ .వ్యవస్థాపక. అధ్యక్షులు: వెలుగూరి. వెంకటేశ్వర్లు, మాజీ.అధ్యక్షులు చినమన గొండ శివకుమార్, గ్రామ ప్రముఖులు దేవుండ్ల ఏడుకొండలు, ప్రిన్సిపాల్: సునీత. అధ్యాపక,అధ్యాపకేతర.సిబ్బంది.పాల్గొనడము జరిగినది.

## పోటా పోటీగా జరిగిన లేపాక్షి బస్టాండ్, వారపు సంత వేలం పాట

ప్రజాభూమి, లేపాక్షి

మండల కేంద్రమైన లేపాక్షిలో పంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్డి ఆనంద్ కుమార్ సర్పంచ్ ఆదినారాయణ ఆధ్వర్యంలో లేపాక్షి బస్టాండ్, వారపు సంత వేలంపాట పోటా పోటీగా జరిగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా బస్టాండ్ వేలంపాట లో లేపాక్షి కి చెందిన శంకర్ రెడ్డి 72, 10,000 రూపాయలకు చేజిక్కించుకున్నారు. వేలంపాట ముగిసేటంతవరకు పాటదారుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. అదేవిధంగా వారపు సంతను సురేష్ అనే వ్యక్తి3,26,000 రూపాయలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ జయప్ప, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, ఎస్సైలు నరేంద్ర, మునీర్ అహ్మద్ లు పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యక్రమాలను అరికట్టేందుకు డ్రోన్ నిఘా

### సిఐ డి. శ్రీనివాసులు, ఎస్సై ఆర్.వి. కొండారెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:



నిర్మానుష్యమైన ప్రదేశాలలో డ్రోన్ నిఘాతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తున్న జిల్లా పోలీసులు. సోమవారం సాయంత్రం పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా ఎస్పీ ఇ.జి అశోక్ కుమార్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు పోరుమామిళ్ల పట్టణ శివారు ప్రాంతాల్లో బహిరంగంగా మద్యం సేవించడం ,గంజాయి సేవించడం, పేకాట, ఈవ్ టిజింగ్ తదితర నేరాల పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచారు. బహిరంగంగా మద్యం సేవించడం గంజాయి సేవించడం వంటి వారు పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోరుమామిళ్ల సి.ఐ డి. శ్రీనివాసులు, ఎస్.ఐ ఆర్.వి కొండారెడ్డి హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాల నిర్వహణ,ఈవ్ టీజింగ్, ఇతర నేరాలు జరగకుండా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పోరుమామిళ్ల పట్టణ శివార్లలో ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో డ్రోన్ కెమెరాతో పరిశీలించిన పోలీసులు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల హెడ్ కానిస్టేబుల్ దుర్గా మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677